# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 23, నవంబర్ 2023 | 16 పేజీలు


## రెండు రోజుల్లో ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ పూర్తి చేస్తాం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**



2లో...

## ముస్లిం మైనారిటీల సంక్షేమం
# బిఆర్ఎస్‌తోనే సాధ్యం



### రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

గోదావరిఖని, ప్రభాతవార్త: ముస్లిం మైనారిటీల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. బుధవారం గోదావరిఖని మార్కండేయకాలనీ బృందావన్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మైనారిటీల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ ముస్లిటం మైనారిటీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. 2లో...



## ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు
# సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలి



2వపేజీలో...

**జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ భాష అన్నారు. బుధవారం డిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లాఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్,అదనపు కలెక్టర్‌లు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా
# తనిఖీ చేసిన సిపి అభిషేక్ మొహంతి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్‌లో గల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేశారు.



9లో...

## మహాముత్తారంలో కాంగ్రెస్ సర్పంచ్‌పై జరిగిన దాడికి నిరసనగా మంథని బంద్

2లో...

# ప్రేమ జంట ఆత్మహత్య

- గడ్డి మందు తాగి ఇద్దరు మృతి
- కనగర్తి గ్రామశివారులో విషాదకర ఘటన
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- చర్చనీయాంశంగా మారిన ప్రేమికుల మృతి



**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఒకరినొకరు ప్రేమించుకున్నారు. ఇద్దరు అందమైనా జీవితాన్ని ఊహించుకున్నారు. కలల ప్రపంచమంలో ఇద్దరు కలిసి జీవించాలని అనుకున్నారు. కానీ ఇంతలోనే వారి ప్రేమకు పెద్దలు ఒప్పుకోలేదు.



2లో..

# ముస్లిం మైనారిటీల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం





మొదటి పేజీ తరువాయి..

షాదిముబారక్‌తో నిరుపేద ఆడ పిల్లల వివాహానికి చేయూతనందిస్తున్నారని అన్నారు. మైనారిటీ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 50ఏళ్ల పరిపాలించిన ముస్లింలను ఓటు బ్యాంక్‌గానే చూశారని, వారి సంక్షేమం కోసం కృషి చేయలేదని అన్నారు. బిఆర్ఎస అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మైనారిటీల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారని అన్నారు. రామగుండం నియోజక వర్గాన్ని ఎమ్మెల్య కోరుకంటి చందర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ముస్లిం మైనారిటీలతో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించి, అసెంబ్లీకి పంపాలని కోరారు. బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ దేశంలోనే ముస్లిం, మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక సిఎం కెసిఆర్ అని అన్నారు. గత ప్రభుత్వాలన్ని ముస్లిం మైనారిటీలను ఎన్నికల సందర్భంలోనే ఓటుగానే చూశాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ ముస్లింల సంక్షేమానికి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ముస్లింలను ఏనాడూ పట్టించుకోలేదని చెప్పారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు తస్నీం భాను రఫీక్, బిఆర్ఎస్ నాయకులు పిటి.స్వామి, జాహిద్ పాషా, గౌస్ పాషా, సలీం హమీద్, ముస్లిం నాయకులు జలీలోద్దీన్, జమీల్, నసీమ్, హఫీజ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన గంగానగర్ కాంగ్రెస్‌కు చెందిన నాయకులు రఫీ, రహీం, మీర్జా ఫయాజ్, బాబా, టిప్పు సుల్తాన్, సద్దాం హుస్సేన్, మెహబూబ్, చాంద్ మణిలకు వారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి..

బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లాఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్,అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు.అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ,ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ,ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ,బ్యాలెట్ పత్రాల ముద్రణ,ఈవిఎం యంత్రాల కమిషనింగ్,ఇంటి నుండి ఓటు సేకరణ,పోలింగ్ సిబ్బంది శిక్షణ,రిసెప్షన్,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు,తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు.జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు 95973 ఆర్డర్ పెట్టామని,ఇప్పటి వరకు 66735 కార్డులు పంపిణీ చేశామని అన్నారు.మిగితా 2923 కార్డులు వెండర్ నుండి తెప్పించి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఓటరు సమాచార స్లిప్పులు ఇప్పటి వరకు 81.29 శాతం పంపిణీ చేశామని,వీటితో పాటు సి విజిల్ కరపత్రాలను కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకొనుటకు జిల్లాలో 1141 ఉన్నాయని,ఈనెల 24,25 తేదిలలో ఇంటినుండి ఓటు హక్కు వినియోగించుకొనుటకు 72 టీమ్‌లను ఏర్పాటుచేశామని తెలిపారు.పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియపూర్తి చేసామని,పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు.పోలింగ్ నాడు విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని,పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బిస్ లత,నోడల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### మహాముత్తారంలో కాంగ్రెస్ సర్పంచ్‌పై
## జరిగిన దాడికి నిరసగా మంథని బంద్

మొదటి పేజీ తరువాయి..



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలం మీనాజీపేటలో మంగళవారం రాత్రి కాంగ్రెస్‌నాయకుడు ఓడేడ్ సర్పంచ్ బక్కారావుపైన బిఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ రాజిరెడ్డి తన అనుచరులతో కలిసి దాడిచేసిన సంఘటనకు నిరసనగా బుధవారం మంథని డివిజన్ బంద్‌కు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో వ్యాపార సంస్థలు బంద్ పాటించాయి. కాగా మంథనిలో దుకాణాలు మధ్యాహ్నం వరకు స్వచ్ఛందంగా బంద్‌పాటించగా పోలీసులు వ్యాపారస్తులతో దుకాణాలను తెరిపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మహముత్తారంలో జరిగిన దాడి విషయాన్ని వ్యాపారస్తులకు వివరించారు. ఏలాంటి సంఘటనలు జరుగకుండా మంథని సిఐ సతీష్, ఎస్సై కిరణ్ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రెండు రోజుల్లో ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ పూర్తి చేస్తాం

మొదటి పేజీ తరువాయి..

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డులను రెండు రోజుల్లోగా పంపిణీ పూర్తి చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరన పమేలా సత్పతి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 10,59,215 ఓటర్లలో ఇప్పటివరకు 7,37,773 మంది ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు త్వరితగతిన ఓటరు సమాచార స్లిప్పులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాకు వచ్చిన 1,11,931 ఓటర్ గుర్తింపు కార్డులతో 1,09,509 కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, మిగతా ఓటరు గుర్తింపు కార్డులను రెండు రోజుల్లోగా పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఆబ్సెంటి ఓటర్ల కోసం 1195 పోస్టల్ బ్యాలెట్స్ 12డి అందించడం, హోమ్ ఓటింగ్ కోసం 31 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 1338 పోలింగ్ కేంద్రాలకు 1477 పోలింగ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిసెప్షన్ అండ్ రిసెప్షన్ కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షన అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచార నిమిత్తం రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఇప్పటివరకు జిల్లాలో 18 ఎంసిసి ఫిర్యాదులు అందాయని, వాటిలో 6 పరిష్కారం చేయడం జరిగిందన్నారు. నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, కరీంనగర రిటర్నింగ్ అధికారి మహేశ్వర్, జిఎం డిఐసి నవీన్ కుమార్, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, డిపిఒ వీర బుచ్చయ్య, డిఆర్‌డిఒ శ్రీలత, సిపిఒ కొమురయ్య, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** పారమిత ఉన్నత పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు బుధవారం గోపాల్‌పూర్ క్షేత్ర పర్యటనకు వెళ్లారు. విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ప్రకృతిని సాగు భూమిని, భూమిసాగు విధానాన్ని పరిశీలించారు. ఏ ఏ భూములలో ఏ ఏ పంటలు పడుతాయో తెలుసుకోవడం జరిగింది. అలాగే చెక్ డ్యాం ప్రాముఖ్యతను తెలుసుకోవడం జరిగింది. నీటిలో నివసించే జీవరాశులను గుర్చి నీటిపై ఆధారపడి జీవించే వృత్తుల గురించి పంట వృద్ధాలను రైతులు ఏ విధంగా ఉపయోగించుకుంటారో వివిధ అంశాలను తెలుసుకున్నారు. ఇంటర్ డిసిప్లినరీ లర్నింగ్(ఐడీఎల్)లో భాగంగా నేర్చుకున్న, అవగాహన చేసుకున్న, సంగ్రహించిన సమాచారాన్ని అన్ని విషయములకు అనగా సబ్జెక్టులకు కలిపి ఎలా నేర్చుకోవాలనే విధానంలో భాగంగా ఈ క్షేత్ర పర్యటనకు వెళ్లడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో 4వ తరగతి విద్యార్థులు అమూల్యమైనటువంటి విషయాలను గ్రహించినందుకు పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్‌రావు పిల్లలకు అసలైన విద్య సమాజంలోని వివిధ వృత్తులు, వారి శ్రమ మొదలగునవి ప్రత్యక్షంగా చూస్తే దాన్ని లోతుగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో జోనల్ స్థాయి స్విమ్మింగ్ పోటీలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బుధవారం కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి స్విమ్మింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి, చంద్రశేఖర్, సీనియర్ స్విమ్మింగ్ కోచ్, ఇతర ప్రతినిధులు హాజరై, మాట్లాడుతూ.. క్రీడలలో స్విమ్మింగ్‌కు ప్రత్యేకత ఉన్నదని, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందినదని, ప్రతి రోజు స్విమ్మింగ్ చేయడం ద్వారా శరీరం అలకగా ఉంటుందని, రోజంతా ఉషారుగా ఉంటామని, ప్రత్యేకంగా రోజువారి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకొని ఆగ్రగామిగా ఉంటామని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో అన్ని వసతులతో కూడిన స్విమ్మింగ్ పూల్‌ను ఏర్పాటు చేయడమైనదని, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికై నేడు పాఠశాలలో స్విమ్మింగ్ పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉన్నవారికి, పోటీతత్వం ఉన్నవారికై ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రీడాకారులకు జోనల్ స్థాయి పోటీలను పాఠశాలలో వేదికగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన 200 మందికిపైగా విద్యార్థులు ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తి చాలా ఆదర్శనీయమైనదని తెలుపుతూ, నేడు నిర్వహించబడినటువంటి అండర్ 13, 17 బాలబాలికల ఎంపిక పోటీలను చాలా గొప్పగా నిర్వహించడం జరిగిందని, ఎంపికైన క్రీడాకారులకు త్వరలో రాష్ట్ర స్థాయి పోటీలలో విజయమే లక్ష్యంగా ప్రోత్సహకాలను అందజేశారు. వివిధ పాఠశాలల ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, టీం కోచ్‌లు, మేనేజర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రేమ జంట ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి..

ఒకరిని విడిచి ఒకరు జీవించలేమని మనస్థాపం చెందారు. ఆ ప్రేమికులు కలిసి జీవించడం వీలుకాకపోయిన, కలిసి మరణించాలనుకున్నారు. గడ్డి మందు తాగి ఆ ప్రేమికులు మృత్యు లోకాని కలిసి వెళ్లిన ఈ హృదయ విధారక ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్లకు చెందిన సామల శ్రీధర్(22)అనే యువకుడు, తంగళ్లపల్లి మండలం ఒగులాపురంకు చెందిన చెల్ల సంధ్య(17)అనే మైనర్ బాలిక పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కనగర్తి-మామిడిపల్లి గ్రామాల మధ్య గల మూలవాగు ప్రాంతం వద్ద ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడగా, ఆటుగా వచ్చిన గొల్లకాపర్లు పోలీసులకు సమాచారం అందించారు. అయితే శ్రీధర్ తల్లిదండ్రులు ఇందిర-లక్ష్మీనారాయణలు కనగర్తి గ్రామం నుంచి 15 ఏళ్ల క్రితం సిరిసిల్ల టెక్స్‌టైల్ ప్రాంతానికి వలస వెళ్లారు.అక్కడే శ్రీధర్ ఐటీఐ సెకండ్ ఇయర్ చదువుతుండగా,ఒగులాపురంకు చెందిన చెల్ల రేణుక-రాజులు కూతురైనా సంధ్య ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతోంది. కాగా వీరిద్దరు ప్రేమించుకోవడంతో, ఇంట్లో తమ పెండ్లికి పెద్దలు ఒప్పుకోరనే అనుమానంతో మంగళవారం ఇంటి నుంచి వెళ్లిపోయారు. కాగా విషయం తెలుసుకున్న సంధ్య తల్లిదండ్రులు తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో తమ కూతురు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. కానీ బుధవారం కనగర్తి గ్రామశివారులో మూలవాగు ప్రాంతంలో పురుగు మందు తాగి మృతి చెందారు. ఘటన స్థలం వద్ద గడ్డి మందు డబ్బా,చెప్పులు ఉన్నాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో అక్కడి చేరుకున్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి

**జగిత్యాల ఎమ్మెల్యే**

**డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
అభివృద్ధిని చూసి ఆదరించి మరో సారి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిపిం చాలని జగిత్యాల ఎమ్మె ల్యే సంజయ్‌కుమార్ పే ర్కొన్నారు. జగిత్యాల అర్బన్ మండలంలోని మోతె గ్రామంలో జగిత్యాల ఎమ్మె ల్యే,బిఆర్ఎస్ జగి త్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్‌కుమార్ సో మవారం కార్నర్ మీటిం గ్‌లు నిర్వహించి చేసిన అభి వృద్ధి పనులు,అందించిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిం చాలని కోరారు.గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బత్తుల రాజిరెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్య క్రమంలో మండల,గ్రామ నాయకులు, మహిళలు, యువకులు,రైతులు తదిత రులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## వ్యభిచారం చేయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

వేములవాడ, ప్రభాతవార్త.
వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో మహిళతో బలవంతంగా వ్యభిచారం చేయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది. పట్టణ సిఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం ఇతర ప్రాంతానికి చెందిన యువతిని పని ఇస్తానని నమ్మించి, ఇంటికి తీసుకెళ్లి బంధించి తనతో డబ్బుల కోసం వ్యభిచారం చేయించి, ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించిన కంసాని శ్రీధర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని అన్నారు. మహాలక్ష్మి వీధికి చెందిన వ్యక్తిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గంజాయి తరలిస్తున్న వ్యక్తిని రామగుండం పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఎస్ఐ బి.వెంకటస్వామి, పిసి అనిల్ కుమార్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల నేపథ్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, మధ్యాహ్నం 3గంటల ప్రాంతంఒల రామగుండం రైల్వే స్టేషన్ ముందు గల ఫేమస్ హోటల్ ముందు గోబింద తర్రె అనే వ్యక్తి అనుమానాస్పదంగా బ్యాగ్‌తో సహా ఉండగా, పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతని వెంబడించి పోలీసులు పట్టుకొని, అతని వద్ద తనిఖీ చేయగా, 10కిలోల గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. దీని విలువ 2,50,000 రూపాయలుంటుందని తెలిపారు. నిందితుడు ఒడిషా రాష్ట్రం గంజాం జిల్లా అతిపూర్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించి, స్వాధీనం చేసుకున్న గంజాయిని, వ్యక్తి తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్‌లో అప్పగించగా, రామగుండం సిఐ వై.చంద్రశేఖర్ గౌడ్ దర్యాప్తు అనంతరం నిందితున్ని బుధవారం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులకు రివార్డులను ఇచ్చి సిఐ అభినందించారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య

కల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని ఎదులాపూర్ గ్రామానికి చెందిన బంధారపు కుమార్,మతిస్థిమితం లేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎదులపూర్ చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కుమార్ కులవృత్తి తో పాటు కొంత వ్యవసాయ భూమి ఉండడంతో వ్యవసాయం చేసుకుంటూ ఉండే వాడు.గత రెండు సంవత్సరాల నుండి మద్యానికి బానిస అయ్యి ప్రతిరోజు మద్యం సేవించేవాడు. మద్యం మత్తులో మతిస్థిమితం లేక గతంలో చాలాసార్లు నేను బతకను చచ్చిపోతానని చెప్పేవాడు.తేది 21,11,2023 రోజు 07.00 గంటలకు తాగి ఇంటికి వచ్చి భోజనం చేసి పడుకున్నాడు. మరుసటి రోజు ఉదయం అనగా తేది 22.11.2023 రోజున కుమార్ ఇంటి ముందు గల గుడిసెలో పైభాగంలో ఉన్న కర్రకు ఉరివేసుకొని చనిపోయినాడు కుమార్ భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదులో తన భర్త మద్యానికి బానిసై మద్యం మత్తులో జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని చనిపోయినాడు. తన భర్త మరణంపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు స్థానిక ఎస్సై తెలిపారు.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



బతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్ళేందుకు చేసిన అప్పులు తీరకపోవడంతో మనస్థాపానికి ఓ యువకుడు గుర్తై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం మండ లంలోని కోమటికొండాపూర్ గ్రామానికి చెందిన రాయేడి గంగారెడ్డి(30) బతుకుదెరువు నిమిత్తం సౌదీ ఆరెబియా వెళ్ళాడు. అక్కడ ఆరోగ్యం బాగా లేకపోవడంతో మూడు నెలల క్రితం ఇంటికి తిరిగి వచ్చాడు. సౌదీ వెళ్ళేందుకు చేసిన అప్పులు ఎలా కట్టాలని మదనపడుతూ తల్లిదండ్రులతో బాధను చెప్పేవాడు. ఈ క్రమంలో ఈనెల 18న పురుగుల మందు తాగి కిందపడి కొట్టుకుంటుండగా చూసిన కుటుంబ సభ్యులు మెట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా పరిస్థితి విషమంగా ఉన్నందున మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక మానసికంగా బాధపడి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి రాజేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:
గంభీరావుపేట మండలం జగదాంబతండాలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృత్యువాతకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వేములవాడకు చెందిన పింటుసింగ్ (30) యువకుడు తన స్నేహితులతో మండల కేంద్రానికి వచ్చి ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయా ణంలో వెళ్తుండగా జగదాంబ తండా పరిధిలో పెద్దమ్మ నుండి గంభీరావుపేట మండల కేంద్రానికి వస్తున్న డీసీఎం ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టడంతో పింటుసింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అదే ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మరో ఇరువురు వ్యక్తులు ప్రమాదం నుండి భయటపడ్డారు. పింటుసింగ్ స్వగ్రామం రాజస్థాన్ కాగా, జీవనోపాధికై వేములవాడలో వ్యాపారం చేస్తు జీవనం సాగిస్తున్నాడు. మృతునికి భార్య ఇరువురు కుమారులు ఉన్నారు. కుటుం భికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త :
జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన రంగు ప్రశాంత్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. అపూర్వ విద్యాసంస్థల్లో డ్రైవర్‌గా పనిచేశాడు ఈ విషయాన్ని విద్యాసంస్థల చైర్మెన్ కు వివరించారు.దీనికి చైర్మన్ పి.వేణు వెంటనే స్పందించి ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. పి.వేణు,వారి స్టాఫ్ కు డ్రైవర్స్‌కు విద్యార్థులకు ప్రశాంత్ కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



**Information Regarding Pending Criminal Cases against Candidate:** FORMAT C-1

NAME AND ADDRESS OF CANDIDATE : T.JEEVAN REDDY
NAME OF POLITICAL PARTY : INDIAN NATIONA CONGRESS
NAME OF ELECTION : TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY
NAME OF CONSTITUENCY : 21-JAGTIAL

I, T. JEEVAN REDDY, a candidate for the above mentioned election, declare for public information the following detials about my Criminal antecedents.

(A) PENDING CRIMINAL CASES : FOUR

| S.NO. | NAME OF COURT | CASE, NO, AND DATED | STATUS OF CASE(S) | SECTION(S) OF ACTS CONCERNED AND BRIEF DESCRIPTION OF OFFENCE(S) |
|---|---|---|---|---|
| 1 | Criminal Courts NAMPALLY HYDERABAD | FIR No.38/2021 Saifabad P.S. | C.C.No. AWAITED | Under Section 143,147,341,290 R/W149 ipc. On the call Given by AICC, Activist of TPCC Organised "LAY SEIZE" of Raj Bhavan, Hyderabad, on 19.01.2021 Against Three FARM Laws, gathered at Assembly Premises, took Rally without permission. |
| 2 | 3-JMFC, PCR Spl.MOBILE Court KARIMNAGAR. | C.C.No.551of 2019 19-01-2014 | SUMMONS | Under Section 188, 171(1) IPC.That on 26-11-2018, T.Jeevan Reddy, along with Gadi Vamshi Kumar (GADDAR), Rachapally villages, whithout taking permission from Returning Officer and Violeted Model Code of Conduct(MCC). |
| 3 | NOT APPLICABLE | FIR No.268 of 2021 P.S. Jagtial Town | Under Investigation | Under Section 188,341 R/W 149 IPC and 51 B Disaster Management Act 2005. That on 11-06-2021 at New Bus Stand Jagtial, T.JEEVAN REDDY and others Congress Party Activists formed Unlawful Assembly against increase Petrol, Diesel, Cost and other Essential COMMODIATES PRICES |
| 4 | NOT APPLICABLE | CRIME No.177/2022,P.S. Jagtial Town | Under Investigation | Under Sectio 143,341, R/W 149 IPC Dated 16-03-2022, Notice U/S 41-A(1) of Cr.P.C. Served. Other Detail NOT KNOWN. |

B DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES : NIL

S/d T.JEEVAN REDDY,21-JAGTIAL

# బీఆర్ఎస్ అవినీతికి చరమగీతం పాడాలి

కథలాపూర్, ప్రభాతవార్త





రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని, ఆ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దింపాలని వేములవాడ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. మండ లంలోని తక్కళ్లపల్లి, దూలూర్, చింతకుంట, ఊట్‌పల్లి, భూష ణ్‌రావుపేట్, తాం డ్రియాల, గంబీర్‌పూర్, బొమ్మెన, రాజారాం తండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పదేళ్లుగా సూరమ్మ ప్రాజెక్ట్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, బీఆర్ఎస్ ప్రభుత్వ అలసత్వానికి ఇది నిదర్శనమన్నారు. బీజేపీకి అవకాశం ఇస్తే త్వరితగతిన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయిస్తామన్నారు. ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్‌కు పాలించే హక్కులేదని, వేములవాడ తనను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గడప గడపకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని, తాను వ్యక్తిగతంగా ప్రజాసేవా చేయలన్న లక్ష్యంతో ఉండి ఇప్పటికే ఎన్నో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు సేవా చేస్తున్నానన్నారు. బీజేపీ గల్ఫ్ బోర్డు ఏర్పాటుకు కృషి చేయడానికి మెనిఫెస్టో విడుదల చేసిందని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడంతో పాటూ ఫీజుల నియంత్రణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, వినోద్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, జలేందర్‌రెడ్డి, మామిడిపల్లి ప్రవీణ్, మహేష్, ప్రతాప్‌రెడ్డి, కిశోర్, సత్యం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత నేత వివేక్ వెంకటస్వామిపై అధికారుల దాడులు సరికాదు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ నాయకులు, చెన్నూరు శాసనసభ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఇంటిపై ఈటీ, ఐడీ అధికారులు దాడులు చేయించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచే వివేక్‌వెంకటస్వామిపై కక్ష కట్టడం సరికాదన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్యలో ఉన్న మైత్రిబంధం బహిర్గతం అయ్యిందని, చెన్నూరులో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలుపించడానికి కుట్ర చేశారన్నారు. వెంకటస్వామిని ఎంతో పొగిడిన బీజేపీ నాయకులు ఈ రోజు వెంకటస్వామి ఇంటిపై ఐటీ దాడులు చేయించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగవద్గీత శిక్షణా తరగతులు ప్రారంభం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని గడిబురుజు ప్రాంతంలోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భగవద్గీత శిక్షణా తరగతులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శ్రీకృష్ణుని విగ్రహానికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బ్రహ్మన్న గారి శంకర్‌శర్మ, చీటి సత్యంరావులు మాట్లాడుతూ భగవద్గీత నేర్చుకోవడం వల్ల మంచి నడవడిక, భాష వల్ల అవగాహన ఏర్పడి ఎా క ్శ ు ది కలుగుతుందన్నారు. విద్యా ర్థులు తమ విద్యలో చక్కని ప్రావిణ్యాన్ని చూపుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీవో, ఏపీవోలకు ట్రైనింగ్ క్లాస్‌లు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గంలో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల్లో విధులు నిర్వర్తించే పీవో, ఏపీవోలకు ట్రైనింగ్ క్లాస్‌లు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, స్థానిక ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో మూడు రోజుల పాటూ ట్రైనింగ్ క్లాస్‌లను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ట్రైనింగ్ క్లాస్‌లకు హాజరైన పీవో, ఏపీవోలకు ఎన్నికల నియమావళి, పోస్టల్ బ్యాలెట్, ఈవీయం మిషన్‌లపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ క్లాస్‌లో సుమారు 64మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించినట్లు ఓటు హక్కును నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల తహశీల్దార్ కిషన్, డీటీ జగదీశ్వర్‌రావు, ఆర్ఐ భూమేష్‌లతో పాటూ కోరుట్ల నియోజకవర్గ స్థాయి తహశీల్దార్స్, డీటీలు, ఆర్ఐలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్స్, పీవో, ఏపీవోలు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు పలకల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన కోరుట్ల సేవాదళ్ సభ్యురాలు శ్రీరాముల రోషిణి నిరుపేద విద్యార్థులకు పలకలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చేయూతనందించేందుకు రోషిణి కృషి చేయడం అభినంద నీయమని, విద్యార్థులు మంచిగా చదువుకొని గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ కార్యదర్శి ఎండి.సోహెల్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:





కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కి మద్దతుగా మండలంలోని సంగెం,అయిలాపూర్ గ్రామాల్లో ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య,వైస్ ఎంపీపీ చీటి స్వరూప లు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రభుత్వ పథకాలను అవగాహణ పరిచి కారు గుర్తుకు ఓటు వేసి కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపియ్యాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు,పీఏసీఎస్ ఛైర్మెన్లు,పాల్గొన్నారు.

## సంజయ్‌కుమార్ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారాలు

కోరుట్ల, ప్రభాతవార్త



బీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పట్టణంలోని బీఆర్ఎస్ కౌన్సిలర్స్ ఆయా వార్డుల్లో విస్తృత ప్రచారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాడన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు చేసి సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీలతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి

**- భూములకు,సాగునీటికి శిస్తు వసూలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే**
**- 24 గంటల కరెంటు,సాగు,తాగునీరు అందజేసిన రైతు బాంధవుడు కెసిఆర్**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలంలోని తాటి పల్లి,మోరపల్లి, చల్ గల్, చర్లపెల్లి, హస్నా బాద్ గ్రామాల్లో జగి త్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ బుధవారం కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని,అటువంటి పరిస్థితి నుండి నేడు తెలంగాణ రాష్ట్ర దేశానికి అన్నంపెట్టే రాష్ట్రంగా ఎదగడానికి కారణం సిఎం కెసిఆర్ వల్లనేనన్నారు.వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరా,చెరువులకు పూర్వవైభవం తీసుకురావడంతో భూగర్భ జలమట్టం పెరగడం,ప్రాజెక్టుల ద్వారా నీటి సర ఫరా చేయడ ంతో తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాలో నేడు భూమికి బరువయ్యేలా పం టలు పండు తున్నాయన్నారు.వరి కోతల సమయం కావడంతో ఎక్కడ చూసినా ధాన్యపు రాశులే కనబడు తున్నాయన్నారు. తాటిపల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువకు మోటర్లు పెట్టుకొని పంటలకు నీరు పెట్టుకుంటుంటే అధికారులు కరెంటు కట్ చేశా రని,కరెంటు పున రుద్ధ రించాలంటూ మీతో పాటు నేను కూడా రోడ్డుపై బైఠాయిం చాను,విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లడంతో రైతులు రాష్ట్రంలోని ఏ కాలువకు మోటర్లు పెట్టుకున్నా కరెంటు కట్ చేయవద్దని సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారన్నారు.గతంలో కాంగ్రెస్,బిజెపిల పాలనను చూసింద్రు,వారి పాలనలో వ్యవసాయానికి కరెంటు ఎట్టించ్చింద్రో కూడా చూసింద్రు ఎన్నికష్టాలు పడ్డారో గుర్తుంచుకోవాలని,తెలంగాణరాష్ట్రం వచ్చిన తర్వాత సిఎం కెసిఆర్ వ్యవసాయానికి కరెంటు ఎట్టిస్తున్నారనే విషయాన్ని పరిశీలిం చాలన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంటు మాత్రమే ఇస్తుందని అన్నారు.సాగునీటిపై శిస్తులు వసూలు చేసింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు.ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇస్తామని అంటున్నారని వారు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఇవ్వలేదని అన్నారు.200 రూపాయలను 2000 లకు పెంచామని, రైతుబంధు,రైతుభీమా, ఇస్తున్నామని అధికారం లోకి వస్తే 400 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు.దళితులకు దళితబంధు పథకం రానున్న 9 ఏళ్లలో అందరికీ అందుతుందని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామని, రోడ్లు వేశామన్నారు.అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశానన్నారు.జగిత్యాల నుండి కిష్టంపేట వరకు రోడ్డు బాకి పడిందని,మళ్లీ గెలిపిస్తే కిష్టంపేట రోడ్డును సైతం వేయిస్తానన్నారు.కార్నర్ మీటింగ్‌కు వచ్చిన డా.సంజయ్‌కుమార్‌కు గ్రామ మహిళలు,గ్రామస్తులు,మంగళహారతులు,డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు.

# రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎమర్జెన్సీ పోరాట యోధులకు పెన్షన్ బిల్లు పెట్టాలి

**- భారత్ సురక్ష సమితి నాయకులు ఎసిఎస్ రాజు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భారత్ సురక్ష సమితి నాయకులు ఎసిఎస్ రాజు మాట్లాడుతూ లోకతంత్ర జాతీయ నేతల పిలుపు మేరకు రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎమర్జెన్సీ పోరాట యోధులకు పెన్షన్ బిల్లు పెట్టాలని అన్నిజిల్లాల నుండి వినతులు పంపాలని పోరాట యోధుల సమస్యలు వారికి ఇవ్వవలసిన వేతన బిల్లు పార్లమెంట్ క్యాబినేట్ సమావేశాల్లో పెట్టాలని కోరారు.1975-77 వరకు ఎమర్జెన్సీలో సత్యాగ్రహాలు, ఎన్నో పోరాటాలు చేసి జైలుకు పోయినామని,కుటుంబపరంగా ఎన్నో సమస్యలు ఎదురుకున్నామని అన్నారు.మాలో చాలా మంది చనిపోయినారు,దాదాపు 48 సంవత్సరాలు జరిగిందని,ఒక్కరికి 65 సంవత్సరాలు నుండి 70 సంవత్సరాలు వయస్సు కూడా ఉన్నాయని అన్నారు.బిజెపి అధికారంలో వచ్చిందని ఎమర్జెన్సీ పోరాడిన వారికి సేవ చేసిన వారికి ఉపకార వేతనాలతో కూడిన మిషన్ ఇవ్వాలని పెద్దలు మాజీ ప్రధాని వాజిపాయి,మాజీ ఉపప్రధాని అద్వాని,పార్టీ పెద్దలు చెప్పిన సందర్భాలు తీర్మానాలు చేసినారని తెలిసిందని అన్నారు.స్వతంత్ర్య సమరయోధులకు ఇచ్చే పెన్షన్ మాదిరిగా భారత్ సురక్ష సమితి సభ్యుల అందరికీ పెన్షన్ వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించాలని కోరారు.మా పోరాట యోధుల బిల్లు క్యాబినేట్‌లో ప్రవేశపెట్టగా మా వృద్ధులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాద్యాక్షులు ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,జిల్లా ఉపాధ్యాక్షులు వేముల పోచమల్లు,బాషెట్టి దుబ్బరాజం,ఎండి కుర్షిద్,ఎండి శమియుద్దీన్,గాదాసు భూమన్న, వేముల దేవరాజం,వనమాల సత్యనారాయణ,ఒడ్డపెల్లి మురళి,నరేందుల శ్రీనివాస్,తునికి అంజన్న,కొత్తకొండ బాలన్న,బోగ దేవన్న సభ్యులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు విధులు నిర్వహించాలి

**సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్‌మీనా**

కోరుట్ల, ప్రభాతవార్త

ఎన్నికల కమీషనర్ నిబంధనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలని కోరుట్ల నియోజకవర్గ సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలు, పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతుల పరిశీలనను పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు. కోరుట్లలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో ఎలక్ట్రానిక్ మిషన్ల కమీషనింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పోలింగ్ సిబ్బంది శిక్షణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం, మల్లాపూర్ మండలంలోని సంగెంశ్రీరాంపూర్ పోలింగ్ కేంద్రం, ఒబులాపూర్ చెక్‌పోస్టులను పరిశీలించారు. ఆయన వెంట పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్, ఎన్నికల అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## జగిత్యాల వార్త

# కొత్తపేట గ్రామంలో గ్రామ అధ్యక్షుడు,డిసి మాజీ చైర్మన్ రావు సుగ్రీవరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నియోజకవర్గ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ముఖ్య నాయకుడు డిసి కమిటీ చైర్మన్ ఎస్సారెస్పీ ఎక్స్ రావు సుగ్రీవురావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాడు.రావు సుగ్రీవురావు ఆధ్వర్యంలో రామాలయం చైర్మన్ న్యాతరి మల్లేశం,చిరుతల రామాయణం కళాకారులు కూడా కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఉపసర్పంచ్ లక్ష్మి గంగారెడ్డి మాజీ సర్పంచి బొమ్మరవెల్లి రాజేశం మాజీ ఉపసర్పంచ్ దాసరి భూమయ్య,విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు సిపెల్లి శంకరయ్య,తురక చంద్రారెడ్డి,పద్మశాలి యువ నాయకులు,డైరీ చైర్మన్ తాటికొండ కిషన్‌రావు,మాజీ వార్డు నెంబర్ వేముండ్ల రాజమల్లు,తొంటి ఎల్లయ్య,పడకల్ నుండి మల్లేశం,మాజీ ఉపసర్పంచ్ ఎస్సీకాలనీ నుండి ఆరేలి రాజేష్,పద్మశాలి సంఘం నుండి దాదాపు ఒక 50 మంది చేరికలు జరిగాయి.

# కొత్తపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో టిఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ మామిడిపెల్లి రామయ్య ఆధ్వర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల ప్రకారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గం అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేస్తూ కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని గ్రామ అధ్యక్షుడు మామిడిపెల్లి రామయ్య,సీనియర్ నాయకులు గంగాధర్,రాజేశం,బూరగడ్డ సంతోష్,వార్డు మెంబర్ జి.కిషన్‌రావు,గొల్లె సూరమ్మ,కుమ్మరి శంకరమ్మ,తుర్కా రామ్‌రెడ్డి,మాజీ రామాలయ అధ్యక్షులు రామడుగు రాజేశ్,వీరి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.

# మౌంట్ కర్మేల్ హైస్కూల్ జగిత్యాలలో షీటీం,ఎహచ్‌టియు టీమ్ విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మౌంట్ కర్మేల్ హైస్కూల్,జగిత్యాలలో షీటీం,ఎహచ్‌టియు టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో మహిళలు హక్కులు,రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు.అదే విధంగా షీటీం పని విధానం వివరించారు.గుడ్ టచ్ బ్యాడ్ టచ్,చిల్డ్ మ్యారేజ్,డయల్ 100,సైబర్‌నేరాలపై అవగాహన కల్గించారు.ఏవైనా సమస్యలు ఉంటే షీటీం నెంబర్ 8712670783ని నిర్భయంగా సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీటీం ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఎస్సై వెంకటేశ్వర్లు,మహిళా కానిస్టేబుల్స్,ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.



# ప్రజలు చూసిన అభివృద్ధి ఒక్క కాంగ్రెస్‌తోనే..బిఆర్ఎస్‌తో అంతా అవినీతే

**-అవకాశమివ్వండి....అభివృద్ధిని చూడండి**

**-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



గత కాంగ్రెస్ పాలనలోనే కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని బిఆర్ఎస్‌తో అవినీతి, అరాచకమే కొనసాగిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. బుధవారం పట్టణంలోని 15వ వార్డు చావిడి, 21వ వార్డు పూజిత ఛానల్, 8వ వార్డు క్లబ్, 7వ వార్డు పొట్టి శ్రీరాములు ఏరియాలలో కార్నర్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇట్టి ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథిగా కొమొరెడ్డి కరం హాజరవ్వగా కొమొరెడ్డి కరం, జువ్వాడిలు మాట్లాడుతూ ఇక్కడ నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమి లేదని కాకపోతే నేనే అభివృద్ధి చేశానని గొప్పలకు పోతున్నాడని తెలిపారు. కరోనా సేవ చేశాను అంటున్నా ఎమ్మెల్యే ఏం చేశారో ప్రజలకు చెప్పాలని చేసేంది ఏమి లేదని కొమొరెడ్డి రాములు హాయంలోనే మున్సిపాలిటి ఏర్పాటైందని అత్యధిక నిధులు తెచ్చారాని దాన్ని కూడా నేనే తెచ్చానని ఎమ్మెల్యే చెబుతున్నారాని నాలుగు సార్లు గెలిచి ఏం చేయలేని ఎమ్మెల్యే ఇప్పుడు తన కొడుకును, తర్వాత తన మనుమడిని కూడా ఎమ్మెల్యేగా గెలిపించి నియోజకవర్గంను కుటుంబ పాలనగా కొనసాగిస్తానని చెబుతున్న విషయాన్ని ప్రజలు గమనించాలని తెలంగాణలో 9ఏళ్ళ పాలనలో అభివృద్ధి శూన్యమని ప్రతి ఒక్కరిపై లక్ష రూ.ల అప్పు చేశారాని ప్రాజెక్టులు నాసిరకంతో కట్టారాని అవి ఇప్పుడే కూలిపోయాయని లక్షల కోట్ల ప్రజాధనం వృథా అయ్యిందని తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారాన్నారు. మిషన్ భగీరథ నీరు అని మురికినీరు ఇస్తున్నారాని తెలంగాణ పోరాడి తెచ్చుకున్న దానిని ఒక్క కల్వకుంట్ల కుటుంబమే లబ్ధి పొంది లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారాని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వారి అవినీతి బయటపెట్టి జైలుకు పంపడం ఖాయమని పెన్షన్లు రావన్న వారిని తరిమి కొట్టాలని కాంగ్రెస్ ఆధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటికి రెండు పెన్షన్లు చొప్పున ఎనిమిది వేల రూపాయలు అందజేస్తుందని అలాగే ఆరు గ్యారెంటీల పథకాలు ఇస్తుందని తెలిపారు. మీరు తప్పకుండా చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమొరెడ్డి కరం, పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, కౌన్సిలర్లు యామ రాజయ్య, ఎండి షాకీర్, నర్సాగౌడ్, రాంప్రసాద్, ప్రేమ్, జెట్టి లక్ష్మణ్, హనుమండ్లు యాదవ్, సంతోష్‌రెడ్డి, రైస్, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**-మళ్ళీ సంక్షేమానికే పట్టం కట్టాలి**

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

గత పాలకులు చేయనిది తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక గీతా కార్మిక పెన్షన్, ప్రమాదబారిన పడితే భీమా రూ.5లక్షల వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలిచింది బిఆర్ఎస్ పార్టీయేనని ఎన్నికల్లో మళ్ళీ కారుగుర్తుకే ఓటు వేసి పట్టం కట్టాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, తనయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు హాజరై మాట్లాడుతూ గీతా కార్మికులు వృత్తి నిమిత్తం చెట్టు మీదకు వెళ్ళగా ప్రమాదవశాత్తు జారి పడిన ఆర్థిన సాయంగా నష్ట పరిహారం తెలంగాణ ప్రభుత్వం అందజేస్తుందని అలాగే హైదరాబాద్‌లో నీరా వంటి సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గీతా కార్మికులకు చెట్లు పెంపకానికి స్థల సేకరణ చేసి అందజేశామని ఈత, తాటి మొక్కలు హరితహారంలో భాగంగా నాటినట్లు తెలిపారు. ఇన్ని సంక్షేమ, ఉపాధి పథకాలు ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వానికే గీతా కార్మికులు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేసి డా.సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

**-బిఆర్ఎస్ అభ్యర్థి డా.సంజయ్**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

అభివృద్ధి చూసి ఓటు వేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. బుధవారం ఇబ్రహీం పట్నం మండలంలోని గోధూర్, తిమ్మాపూర్ వంటి తదితర గ్రామాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ మేరకు డా.సంజయ్ మాట్లాడు తూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు.ఒక సారి నాకు అవకాశం ఇస్తే



మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని వివరించారు. వృత్తిరీత్యా వైద్యుడిని అయినా కూడ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వచ్చానని పెద్ద మనుషతో ఆశీర్వాదించాలని కోరారు. కాగా గ్రామంలో ఎక్కడికెళ్ళినా ప్రజల ప్రభంజనం వెల్లు విరుస్తుందని చర్చించు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు సోమ ప్రభాకర్, నేరేల్ల హేమలత దేవేంధర్, సున్నం నవ్యశ్రీ సత్యం, ఎంపిటిసి దేశెట్టి మమత, దేశెట్టి రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని నడికుడ గ్రామానికి చెందిన మాల, మాదిగ సంఘ సభ్యులు బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర య్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారాని దీని కారణంగా పార్టీలో మరింత జోష్ పెరిగిందన్నారు. ఇట్టి చేరికలను చూస్తూ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## రామలింగేశ్వర ఆలయంలో అయ్యప్ప దీక్షాపరుల మాలధారణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురుస్వామి వినోద్ చేతులమీదుగా పాతదాంరాజ్‌పల్లి గ్రామానికి చెందిన 25మంది స్వాములు బుధవారం మాలధారణ స్వీకరించారు. ఈ మేరకు గురుస్వామి వినోద్ మాట్లాడుతూ చలికాలంలో మాలధారణతో భక్తితో పాటు ఆరోగ్యంగా ఉంటారాని ప్రతి ఒక్కరు మాలధారణ చేసి అయ్యప్పను తలుచుకుంటే ఆరోగ్యం, ఐశ్వర్యం రెండు కలిసి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైదా శ్రీనివాస్, గురుస్వాములు అయ్యారి దశరథ ం, మనోహర్, గడ్డం జలపతిరెడ్డి, సామ మోహన్‌రెడ్డి, బెజ్జారపు నరేష్, రాకేష్, హనుమండ్లు, శివ, సుతారి రాజేంధర్, కలికోట గంగాధర్, గంగారెడ్డి, రమేష్‌రెడ్డి, జలపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దు

**-జగిత్యాల ఎస్పి సన్‌ప్రీత్ సింగ్**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఓటు హక్కును వినియోగించుకునేటప్పుడు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని జగిత్యాల ఎసి ్ప సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు వర్షకొండ గ్రామాల్లో ఉన్న సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పి బుధవారం పరిశీలించారు. ఈ మేరకు గ్రామసు ్థలతో ముచ్చటించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎవరి ప్రలోభాలకు లొంగవద్దని గుర్తు చేశారు. అంతకుముందు పోలీస్ స్టేషన్ సందర్శించి పరిసరాలను పరిశీలించి మండలంలో ఉన్న లాండ్ అర్డర్ పరిస్థితిని రానున్న అసెంబ్లీ ఎలక్షన్ దృష్ట్యా పోలీస్ స్టేషన్‌లో తీసుకున్న ఎన్నికల సంసిద్ధత గురించి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజు తీసుకోవాలి ్సన అని ్న జాగ్రత్తలను వివరించారు. సమస్యాత్మక గ్రామాల్లో ముందస్తుగా భద్రతను కల్పించాలని సూచించారు. ఆయనతోపాటు మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడి , మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ, ఎస్సైలు ఉమాసాగర్, చిరంజీవి, తదితరులున్నారు.

# నా చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత అభివృద్ధికై పని చేస్తా

**- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని/మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నా చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత అభివృద్ధికై పని చేస్తానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి కార్మికుల దీవెన యాత్రలో సంఘటి, అసంఘటిత కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ పెంచాల తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం ఓసిపి 3, వర్క్‌షాపులో రామ గుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఐఎన్‌టి యుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొ న్నారు. విధులు నిర్వహి స్తున్న కార్మి కులను కలిసి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసిపిలతో బొందల గడ్డగా అవుతుం దని, ఓసిపిలు కాకుండా కుర్చీ వేసుకొని ఆపుతానని చెప్పిన కెసిఆర్ ఓసిపి 5 ప్రారంభించి, ఈ ప్రాంతాన్ని బొందల గడ్డగా చేశారని ఆరోపించారు. రామగుండం ప్రాంతానికి ఏమీ అభివృద్ధి చేశారని కెసిఆర్ గోదావరిఖనికి వస్తున్నారని ప్రశ్నించారు. ఓసిపి బ్లాస్టింగ్‌లతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవు తున్నారని, ఇండ్లు బీటలువారుతున్నాయని అన్నారు. ఓసిపి కాకుండా కాంగ్రెస్ పార్టీ అనేక పోరాటాలు చేయడం జరిగిందని, పోలీసులను అడ్డం పెట్టుకొని ఓసిపిని ప్రారంభించారని అన్నారు. సింగరేణి కార్మిక కుటుంబాలకు రక్షిత మంచినీరు సరఫరా చేయిస్తానని, కార్మికులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్ శంకర్ నాయక్, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, సత్యనారాయణ రెడ్డి, అక్బర్ అలీ, దుర్గా ప్రసాద్, సంపత్ రెడ్డి, హరిహరన్, అనుము రాములు, తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, చక్రపాణి, మార్క రాజు, కిషన్ నాయక్, కేశవులు, మార్కండేయ, పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఐఎన్‌టియుసి నాయకులు, ఎఐటియుసి నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# భౌతిక దాడులను తీవ్రంగా ఖండించిన రామగిరి కాంగ్రెస్ శ్రేణులు

రామగిరి-ప్రభాతవార్త



ప్రజా ప్రతిఘటన మావోయిస్టు నేత, ముత్తారం మండలం ఓడేడు సర్పంచ్ బక్కారావు దంపతులపై జరిగిన దాడిని నిరసిస్తూ రామగిరి కాంగ్రెస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని షాపింగ్ కాంప్లెక్స్ మరియు విద్యాసంస్థలు శాంతియు తంగా సంపూర్ణ మద్దతు తెలిపి బంద్ ప్రకటించాయి. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రామగిరి కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారు మాట్లాడుతూ మహాముత్తారంలో శ్రీధర్‌బాబు కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని తిరిగి వస్తున్న ప్రజా ప్రతిఘటన మావోయిస్టు నేత, ముత్తారం మండలం ఓడేడు సర్పంచ్ బక్కారావు దంపతులపై బీఆర్‌ఎస్ నాయకులు భౌతిక దాడులు జరిపి గాయపరిచిన తీరును తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా వారిని గాయపరిచిన దుండగులు తిరిగి వారినే గాయపరిచినట్టు నాటకం మొదలు పెట్టారని అక్కడ జరిగిన నిజనిజాలను తెలుసుకోని పోలీసు యంత్రాంగం పూర్తి విచారణ జరిపి దాడికి పాల్పడిన దుండగులను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతోనే బీఆర్‌ఎస్ నాయకులు ప్రతి మండలంలో భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, గతంలో కూడా ఇలాంటి దాడులు జరిపారని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఇటు మంథ నిలో, అటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో మహిళల చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 4వ డివిజన్‌లో బుధవారం మహిళలు సుగుణ, నీలిమ, శారద, లక్ష్మి, సుశీల, పుష్పలత, నీరజ, స్వరూప, సుశీల కృష్ణ, వాజీదాలు బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కుమారై కోరుకంటి ఉజ్వల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రెండవ సారి గెలవబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ రావు, రాజమణి తదితరులున్నారు.

## అసెంబ్లీ ఎన్నికలపై అవగాహన సదస్సు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బేగంపేట గ్రామంలో ఎస్సై కటికే రవిప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు, యువతకు మరియు రాజకీయ వ్యక్తులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అందరిని ఉద్దేశించి రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అందరూ శాంతియుత వాతావరణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తోడ్పడాలని తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతలను కొనసాగించుటకు అందరు సహకరించాలని తెలియజేసారు. ఎవరికైన అసాంఘిక కార్యకలాపాల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## ఎలిగేడు, ధూళికట్టలో దాసరి గెలుపు కోసం ప్రచారం

ఎలిగేడు, ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరిమనోహర్‌రెడ్డిని గెలిపించాలని బుధవారం ఎలిగేడు మండలం కేంద్రంలో మాజీ ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మీ దుగ్గయ్య ధూళికట్టలో మాజీ ఎంపిటిసి మారం కొమురయ్య, శివపల్లె వార్డు మెంబర్ పొన్నాల సౌజన్య, అనిల్ , కుమార్ ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే అమూల్ చేసే పథకాలు గత హాయంలో చేసిన అభివృద్ధిని వివరించి ఓట్లు వేయాలని కోరారు. 24 గంటల కరెంటు ఇచ్చే టిఆర్ఎస్ కావాలా మూడు గంటల కరెంటు ఇస్తానన్న కాంగ్రెస్ కావాలా మీరే ఆలోచించి ఓటు వేయాలని ఓటర్లకు వివరించారు. ఈ ప్రచారంలో టిఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో భాగంగా వాహనాలు తనిఖీ

జూలపల్లి, ప్రభాతవార్త :



వాహనాల తనిఖీ, ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ వాహనాలను తనిఖీ చేశారు. మద్యం, డబ్బు రవాణాను అరికట్టేందుకు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది సహకరిస్తున్నారని అన్నారు. వారి వెంట ఏఎస్ఐ శ్రీనివాసరావు, కానిస్టేబుల్స్ శ్రీకాంత్, శాంతయ్య ఉన్నారు.

## ఇంటి వద్దనే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

**- ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధులు, వికలాంగులు**

చందుర్తి, ప్రభాతవార్త.



శాసన సభ ఎన్నికల్లో మొదటిసారిగా వృద్దులకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను చందుర్తి మండలంలోని కట్టలింగంపట, కొత్తపేట, బండపల్లి, దేవుని తండా, కిష్టంపేట, రామారావుపల్లె తదితర గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని 36 మంది వృద్దులు, దివ్యాంగులు, ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎంపిడిఓ రవీందర్ తెలిపారు. ఇది ఇలా ఉండగా కట్టలింగంపేట గ్రామంలో వృద్ధులకు ఓటు వేసే పరిస్థితి లేకపోవడంతో కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని అధికారులను కోరగా, వారు నిరాకరించారు. దీంతో ఇరువురి మధ్య కాస్త వాగ్వాదం జరిగింది.

# ఎన్నికల ప్రచారానికి ఆశేశంగా హజరైన జనం

**- ఉచిత కరెంట్ కావాలా..? కాంగ్రెస్, బిజెపిలు కావాలా..?**

**- ఆలోచించి ఓటు వేయండి.. బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రేపు మూడోసారి రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్, బిజెపిల కల్లోబొల్లి మాటలు నమ్మకండి.. ప్రజ సంక్షేమానికి కట్టుబడి ఉన్న కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు ఆలోచించి ఓటు వేయండి అంటూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ మండలంలోని సింగాపూర్, తుమ్మనపల్లి, మాందాడిపల్లి, జమ్మికుంట మండలంలోని సైదాబాద్, మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాకాలనీ, శివాలయం, హుజురాబాద్‌రోడ్, కొత్తపల్లిలో కౌశిక్‌రెడ్డి సుడిగాలిలా పర్యటించారు. ఈ సందర భంగా తుమ్మనపల్లి, సైదాబాద్‌లలో మాట్లాడుతూ 10 సంవత్సరాలు సిఎం కేసిఆర్ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలకు గాను, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలితాల వల్ల రేపు మన ప్రభుత్వమే అధికారంలోకి రాబోతున్నదని కౌశిక్‌రెడ్డి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ పార్టీ మీటర్లకు మోటర్లు పెట్టమట్టున్నారు. బిజెపి పార్టీ ప్రజల మధ్య మత రాజకీయాలు ముడిపెడుతూ ప్రజలను విడగొడుతున్నదని, ఒక తల్లి పిల్లల్లాగా కలిసిమెలిసి ఉండే లౌకికవాదం కల్గిన బిఆర్ఎస్ పార్టీ కావాలా..? కట్టు కథలు చెబుతున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలను నిలదీయండి అంటూ కౌశిక్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. 24గంటల ఉచిత కరెంట్ కావాలా..? కాంగ్రెస్ ఇచ్చే 3గంటల కరెంట్ కావాలా..? తేల్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టోలో సౌభాగ్యలక్ష్మి, పథకం కింద ప్రతి ఇంటి మహిళ యజమానురాలుకు ప్రతినెల 3000రూపాయలు అందించడం జరుగుతుందని కౌశిక్‌రెడ్డి తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్నబియ్యంతో పాటు 5లక్షల రూపాయల భీమా, ఆరోగ్య శ్రీ కింద 15లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు నేను ఇచ్చిన హామీ ప్రకారం వెయ్యి కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టకపోతే, జీవితంలో నేను ఓటు అడగను అని కౌశిక్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. వ్యవసాయ రుణమాఫీ 80శాతం వరకు పూర్తయిందని, ఇంకా 20శాతం డిసెంబర్ తర్వాత పూర్తవుతుందని, బ్యాంకులో డబ్బు జమ అయి ఉన్నదని, రుణమాఫీ కానీ పక్షంలో సొంతంగా తన ఆస్తులు అమ్మి బ్యాంకుల్లో ఉన్న అప్పులు చెల్లిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలను కరీంనగర్ జిల్లాకే ఆదర్శంగా మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని, నాయిని చెరువును మిని ట్యాంక్‌బండ్ పర్యాటక కేంద్రంగా మారుస్తానని, పట్టణంలోని అంబేద్కర్‌కాలనీ, హౌసింగ్‌బోర్డు కాలనీల వంటి లోతట్టు ప్రాంతాలకు శాశ్వత నీళ్ల మళ్లింపు కార్యక్రమం చేపట్టి తీరుతానని కౌశిక్‌రెడ్డి పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, అభ్యర్థి సతీమణి శాలినిరెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గెందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్లు దేశిని స్వప్నకోటి, కొలిపాక నిర్మల శ్రీనివాస్‌లతో పాటు అనేక మంది కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నేర చరిత్ర ఉన్నవాళ్లను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు

**- బ్రాహ్మణిజం అంతమైయ్యే వరకు నా పోరాటం ఆగదు**

**- బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు**



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలో నేర చరిత్ర ఉన్నవారికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు ప్రోత్సహిస్తూ వారందరిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటూ బిఆర్ఎస్ నాయకులపైన దాడులు చేయిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ దౌర్జనా ్యలపైన, దాడులపైన ఎన్నికల అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు ఎని ్నకల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆయన కాం గ్రెస్ నాయకుల దౌర్జన్యాల పైన ఫిర్యాదుతో పాటు సిడిని రిటర్నింగ్ అధికారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంథనిలో మళ్లీ బ్రాహ్మణిజం బయటపడుతుందని కేవలం కొద్ది మంది ఉన్న బ్రాహ్మణులు పెద్దమొత్తంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బిసిలపైన దౌర్జన్యాలు చేస్తున్నారని, మంథనిలో బ్రాహ్మణిజం అంతం అయ్యేవరకు నా పోరాటం ఆగదని ఆయన అన్నారు. నేర చరి త్ర ఉన్నవాళ్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటూ తమపైన దాడులుచేయిస్తున్నారని అన్నారు. మహాముత్తారం మండలానికి ఏలాంటి సంబంధం లేని ఓడేడ్ సర్పంచ్ బక్కారావు వెళ్లి డబ్బులు పంచుతుంటే బిఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారని ఆయన అన్నారు. దీనితో బక్కారావు బిఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ రాజిరెడ్డితో పాటు మరికొంతమందిపైన మరణాయుధాలతో దాడిచేశాడన్నారు. బక్కారావుకు మీనాజజీపేటలో ఏం పనిఉందని అక్కడికి వెళ్లి తమ ప్రజాప్రతినిధులపైన దాడులు చేశారన్నారు. బక్కారావు తనకు తాను గాయం చేసుకుని దాడిచేశాడని చెప్పుకుంటున్నాడని అన్నారు. మాజీ సక్సలైట్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని వారికి తుపాకులు ఇప్పించి తమపైన దాడులు చేయిస్తున్నారని దీనిపనైన ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. బక్కారావుకు నేర చరిత్ర ఉందని అనే దోపిడీలకు పాల్పడి ఫణిభక్షి గ్రూపునకు చెందిన వ్యక్తి అని ఆయన అ న్నారు. బిసిలు రాజకీయంగా ఎదుగితే వారిని అంతం చేయాలని కాంగ్రెస్ అభ్యర్థి చూస్తున్నాడని ఆయన అన్నారు. ఎన్నికల్లో గెలువటానికి కాంగ్రెస్ అభ్యర్తి గడియారాలు ఇస్తు దానిలో డబ్బులు పెడుతునా ్నడని ఆయన అన్నారు. మహాముత్తారం మండలంలో జరిగిన సంఘటపనైన ఎన్నికల సంఘం పూర్తిస్థాయిలో విచారణ జరిపాలని అదేవిధంగా పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మంథని మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సెగ్గెం రాజేష్, శంకేసి రవిందర్, ఏగోలపు శంకర్‌గౌడ్, ఎక్కటి అనంతరెడ్డి, కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. జమ్మికుంటలో గురువారం జరగనున్న బహిరంగ సభ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగు చెంది ఉన్నారని, ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, రేవంత్ రెడ్డి బహిరంగ సభకు నియోజకవర్గంలోని ప్రజలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ నాగ మధు యాదవ్, జమ్మికుంట మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిని రవి, ఎండి. సజ్జత్, గూడెపు సారంగపాణి, ఎండి. ఇమ్రాన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి పార్టీలను నమ్మి మోసపోవద్దు

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి**



**వీణవంక, ప్రభాత వార్త:** కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు ఒక్కటే అని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల ప్రణవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని లస్మక్కపల్లి, రెడ్డిపల్లి, శ్రీరాములపేట, కోర్కల్, నర్సింహుల పల్లి గ్రామాలకు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్ రాగా ఆయా గ్రామాల నేతలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కేసీఆర్ తన 10 సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలైన ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూం, దళితులకు 3 ఎకరాల భూమిని ఇవ్వకుండా మోసంగించారన్నారు. రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే కేంద్రంలో అధికారంలో ఉండి ఒక్క పనిచేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు రుణమాఫీ, ఆరోగ్య శ్రీ, 108, 104 లాంటి పథకాలను అమలు చేసి ఆదర్శంగా నిలిచాయన్నారు. రేపు అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అయిన రైతులు, కౌలు రైతులకు పెట్టుబడి సహాయం కింద సంవత్సరానికి 15వేలు, ఇండ్ల నిర్మాణంకు 5 లక్షలతో పాటు ఇంటి స్థలం ఇవ్వబడుతుంది అదే విధంగా పేద మహిళలకు నెలకు 2500 పెన్షన్, 500 లకు గ్యాస్ సిలిండర్ ను అందజేస్తుందని వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో నా యొక్క చేతి గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సుకాషి యాదగిరి, హరీష్‌రెడ్డి, వెంకన్నతో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, శ్రీరాములపేట గ్రామాల నుండి మాజీ సర్పంచ్ లతో పాటు పలువురు చేరేందుకు రాగా ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# మంథని నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

**- మంథనిలో ఫాక్షన్ రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ**

**- రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం అందదించిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త :** మంథని నియోజకవర్గంలో అరాచకాలను హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మహముత్తారం మండలంలోని మీనాజిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కోసం ప్రచారం చేస్తున్న ఓడేడ్ సర్పంచ్ బక్కారావుపైన దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని మంథని కాంగ్రెస్ అభ్యర్తి శ్రీధర్‌బాబు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమనాయక్ ను కోరారు. బుధవారం మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు దౌర్జన్యాలను, ఆరాచకాలపైన చర్యలు తీసుకోవాలని ఆయన వినతి పత్రం అందించారు. వినతిప త్రం అందించటానికి పట ్టణంలోని ఆయన నినవాసం నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందించారు. మహాముత్తారం మండలంలోని మీనాజిపేట గ్రామంలో తమ నాయకుడు బక్కారావుపైన మాజీ జడ్పీటీసీ రాజిరెడ్డితో పాటు మరికొంత మంది దాడులు చేశారని అదేవిధంగా కాంగ్రెస్ నాయకులను చంపుతామని బెదిరిస్తున్నారని బక్కారావుపై జరిగిన హత్యాయత్నం పైన సత్వరమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలో మహారాష్ట్ర, కర్నాటక, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండడి నంబర్‌ప్లేట్ లేని వాహనాలో ్ల నల్ల స్టిక్కర్ వేసుకుని తిరుగుతూ కాంగ్రెస్ నాయకులను భయాందోళనకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. వీటిపైన తాము రాష్ట్ర ఎన్నికల అధికారికి, కేంద్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికలను శాంతియుత వాతావర్ణంలో జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి అభిషేక్ మొహంతి

మొదటి పేజీ తురువాయి..

పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్థుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్‌లు, రూట్ మార్చ్, వాహన తనిఖీలులు నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలని, పాత ఎన్నికల నేరస్థులు, రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న సిబ్బందితో వారికి కేటాయించబడ్డ ప్రాంత పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరగనున్నందున రెట్టించిన ఉత్సాహంతో, పటిష్ట ప్రణాళికతో పనిచేయాలన్నారు. మోడల్ కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టాలని, గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. నిఘా వ్యవస్థను పటిష్ట పరచి అనుమతి లేని సమావేశాలు, విందు కార్యక్రమాలు, అక్రమ పంపిణీలను గుర్తించి బాధ్యులతో పాటు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల మస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని, ఉల్లంఘిస్తే బౌండ్ డౌన్ చేసి పూచికత్తు సొమ్ము మొత్తాన్ని జప్తు చేయాల్సి వస్తుందని, జైలు శిక్ష కూడా విధించబడుతుందని, ఎన్నికల ప్రక్రియ ముగిసే



వరకు పోలీస్ వారికి పూర్తిగా సహకరించాలని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే ప్రయత్నం చేసిన లేదా పాల్పడిన చాలా కఠినంగా వ్యవమరి స్తామన్నారు. వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావాళిని రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు పరచాలన్నారు. విధుల్లో పక్షపాత వైఖరి ప్రదర్శించినా లేదా నిర్లక్ష్యంగా వ్యవహరించినా శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్‌లు స్వామి, కళ, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాల్లో ఫూట్ మార్చ్, వాహన తనిఖీలు

**- ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ప్రజల్లో అవగాహన కల్పించేలా వీధుల్లో సమావేశాలు**

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకునే ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కరీంనగర్‌లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వీధుల్లో బుధవారం స్థానిక పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీంల ఆధ్వర్యంలో ఫూట్ మార్చ్, వాహన తనిఖీలు చేపట్టించామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా బుధవారం గీతాభవన్ చౌరస్తా, గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల, కాశ్మీర్ గడ్డ, గోదాం గడ్డ, సప్తగిరి కాలనీ పలు వీధుల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. పలు చోట్ల వాహన తనిఖీలు నిర్వహించామన్నారు. అనుమానస్పద వ్యక్తులను పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, దర్పన్ అప్లికేషన్ ద్వారా తనిఖీలు చేశామన్నారు. గతంలో ఎన్నికల సమయంలో జరిగిన సంఘటనల ఆధారంగా సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలుగా గుర్తించబడి, రాబోయే రోజుల్లో ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు శాంతి భద్రతలకు, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నటువంటి పలు వీధుల్లో సమావేశాలు నిర్వహించి ప్రజల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కార్యక్రమం కల్పించడంతో పాటు ఇట్టి వీధుల్లో ఉన్నటువంటి ఎన్నికల నేరస్తులు, రౌడీ షీటర్లు, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వ్యక్తులను సమావేశపరిచి, ప్రజల సమక్షంలో ఎన్నికల ప్రక్రియకు



విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ముందస్తు చర్యల్లో పలువురు పాత నేరస్థులను ఇప్పటికే సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేసామని, ఉల్లంఘించినట్లయితే పూచికత్తు సొమ్ము జప్తు చేయబడుతుందని, అవసరమైతే జైలు శిక్ష కూడా విధించబడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిష్పక్షపాతంగా పూర్తి పారదర్శకతతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేసేలా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీలు నరేందర్, టూ టౌన్ సీఐ రాంచందర్ రావు, హెడ్ క్వార్టర్ నుంచి స్పెషల్ యాక్షన్ టీంలు, స్థానిక పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తో మైనారిటీల సంక్షేమం

**- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మోసపోతాం**

**- ఎమ్మెల్యే దాసరిని భారీ మెజారిటీతో గెలిపించాలి**

**- హోం మంత్రి మహమూద్ అలీ**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ముస్లిం మైనారిటీల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మైనారిటీల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో సిఎం కెసిఆర్ ముస్లిం, మైనారిటీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. షాది ముబారక్‌తో నిరుపేద ఆడ పిల్లల వివాహానికి ఒక లక్షల 16వేల రూపాయలు చేయూతనందిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం 204 మైనారిటీ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది విద్యార్థులు అమెరికా, లండన్, ఆస్ట్రేలియా లాంటి దేశాలలో ఇంజనీరింగ్, మెడిసిన్ ఉన్నతమైన చదువుల కోసం సుమారు 2300 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి 20లక్షల రూపాయలు ఖర్చు చేస్తుందని, హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. అంతేగాకుండా మత గురువులు మౌజమ్, ఇమాములకు గౌరవ వేతనంతో కూడిన 5వేల రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు పరిపాలించినా ముస్లింలను ఓటు బ్యాంక్ గానే చూశారని, వారు ఏనాడూ సంక్షేమం కోసం కృషి చేయలేదని అన్నారు. అంతేగాకుండా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అక్కడి కాంగ్రెస్ నాయకులు గుండాల్లా ప్రవరిస్తూ ముస్లిం యువతుల బురుకాలు లాగేస్తున్నారని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు మైనారిటీల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారని అన్నారు. 2014 సంవత్సరానికి ముందు రేవంత్ రెడ్డి గతంలో ఆర్ఎస్ఎస్, టిడిపి, నేడు కాంగ్రెస్ నాయకునిగా లేని పోని వాగ్దానాలతో ప్రజలను అయోమయంలో పడేలా గురి చేస్తున్నాడని అన్నారు. రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. పెద్దపల్లిలో దాసరి మనోహర్ రెడ్డి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి




చేశారని, ముస్లిం మైనారిటీలతో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న దాసరి మనోహర్ రెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 200 రూపాయలు పెన్షన్ ఇస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు వేల రూపాయలు పెన్షన్ అందజేస్తున్నామని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెద్దపల్లిలో మంచినీటి కొరత అధికంగా ఉండేదని, రెండు, మూడు రోజులకు ఒకసారి మంచినీళ్లు వచ్చేవని, బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టణంలో ఇంటింటికి నల్లా సౌకర్యం ఏర్పాటు చేసి గోదావరి నీళ్లు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా 24గంటల పాటు విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. అదేవిధంగా రంజాన్, ఈద్గా పర్వదినాలలో ఆ పరిసరాలలు పరిశుభ్రంగా ఉండేది కాదని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ పరిసర ప్రాంతాలు ఒక చక్కటి వాతావరణం ఉండేలా తయారు చేశామని అన్నారు. అదేవిధంగా శ్మశాన వాటికకు కలెక్టర్‌తో మాట్లాడి ఒక ఎకరం ప్రభుత్వ స్థలమైన, లేదా ప్రైవేట్ స్థలంలో తన సొంత ఖర్చులతోనే కొనైనా ఇచ్చిన మాట నెలబెట్టుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ నెల 30వ తేదీన ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, ఈసాక్, మాజీ చైర్మన్ అక్బర్ హుస్సేన్, రాష్ట్ర నాయకులు ఉమేజార్, నియోజక వర్గ ఇన్‌ఛార్జి పౌర సరఫరాల చైర్మన్ రవీందర్ సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, వైస్ చైర్మన్ నజ్మీన్ సుల్తానా మోబిన్, కౌన్సెలర్లు, ముస్లిం మత పెద్దలు, పెద్దపల్లి ముస్లిం యువతులు, నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో నిందితుడికి 20 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష

**- శిక్షతో బాటు 6వేల రూపాయల జరిమాన విధించిన అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామానికి చెందిన వికలాంగురాలైన మైనర్ బాలికపై గత ఫిబ్రవరి నెలలో అత్యాచారం చేసిన ఇదే గ్రామానికి చెందిన పీచు శేఖర్ (శేఖర్‌రెడ్డి)ని బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఇట్టి కేసు దర్యాప్తులో భాగంగా ముద్దాయి పీచు శేఖర్‌రెడ్డిని కరీంనగర్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టులో పలుమార్లు హాజరు పరచగా, కేసు వివరాలు పూర్తిగా పరిశీలించిన అనంతరం ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి, జస్టిస్ శ్రీవాణి బుధవారం రోజున ముద్దాయిని నేరస్థునిగా గుర్తించి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో బాటుగా 6వేల రూపాయల జరిమానా కూడా విధించినట్లు తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా కృషి చేసినందుకుగాను ఇన్వెస్ట్‌గేషన్ ఆఫీసర్, ఇన్స్‌పెక్టర్ రమేష్, వి వెంకటేశ్వర్లు, డిప్యూటి డైరెక్టర్ ప్రాసిక్యూషన్, చిగురుమామిడి ఎస్సై బి రాజేష్, హెడ్ కానిస్టేబుల్స్ డి శ్రీనివాస్, డి సతీష్ కుమార్ రెడ్డిలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా అభినందించారు.

## బారాసా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పుల పాలయ్యింది

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** బారాస ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని,అలాగే ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎస్సీ కాలనీతో పాటు పలు వీధుల్లో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గడపగడపకు వెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని,ధర్మపురి పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ధర్మపురి నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను బారాస నాయకులకు,కార్యకర్తలకే అందించారని ఆరోపించారు.బారాస ప్రభుత్వాన్ని తిరిగి గెలిపిస్తే రాష్ట్రం మరింత అప్పుల పాలవుతుందని విమర్శించారు.అనంతరం స్థానిక జిమ్ సెంటర్ వద్దకు వెళ్లి జిమ్ చేస్తున్న యువకులతో మాట్లాడి,రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చరిత్రపై అవగాహన కలిగి ఉండాలి

**- పురావస్తు శాఖ సహాయ సంచారకులు ఎన్.సాగర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** చారిత్రకపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండడంతో పాటు చారిత్రక సంపదను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పురావస్తు శాఖ సహాయ సంచాలకులు ఎన్.సాగర్ అన్నారు. ప్రపంచ వారసత్వ వారోత్సవాల సందర్భంగా బుధవారం ఎస్ఆర్ఆర్ కళాశాలలో కరీంనగర్ పురావస్తు శాఖ సహాయ సంచాలకులు ఎన్.సాగర్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ కళాశాల చరిత్ర మొదటి రెండవ మూడవ సంవత్సరం విద్యార్థులకు వారసత్వ సంపద పరిరక్షణలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. భాగంగా ఎన్.సాగర్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి చరిత్రపై కనీస అవగాహన కలిగి ఉండాలని చారిత్రక సంపదను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్, హిస్టరీ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ఆచార్యులు సుధాకర్, ఆచార్యులు రాజేందర్, పురాతత్వ పరిశోధకులు సునీల్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రణవ్ తల్లి పద్మశ్రీ ప్రచారం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ తల్లి పద్మశ్రీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆమె వెంట మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓటర్లకు ఆరు గ్యారంటీ మేనిఫెస్టో లో వివరించారు. మండల కేంద్రంలో గడపగడపకు వెళ్లి చిన్న పెద్దలతో ఆప్యాయతగా పలకరిస్తూ తన కుమారుడు వొడితల హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రణవ్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని ఓటర్లను వేడుకున్నారు. గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరికి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తౌటం రవీందర్, దేశిని ఐలయ్య, కంభంపాటి ప్రసాద్, వంశీ, రమేష్ గౌడ్, తరిగొప్పుల నరేష్, నాయకులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి గుర్తించి....మరోమారు బిఆర్ఎస్‌ను గెలిపించండి

**-ఎన్నికల ప్రచారంలో**

**ఎమ్మెల్యే సతీమణి సరోజన**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

కోరుట్ల ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును నాలుగు సార్లు గెలిచి అభివృద్ధికి ఎళ్ళవేళలా కృషి చేశారాని మరోమారు బిఆర్ఎస్‌కు ఓటు వేసి కోరుట్ల ఎమ్మెల్యేగా తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజన ఎన్నికల ప్రచారంలో తెలిపారు. బుధవారం పట్టణంలోని 5వ వార్డులో తనయుడు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సరోజన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాదిరిగానే తనయుడు కోరుట్ల నియోజక వర్గంను మరింత అభివృద్ధి చేస్తారాని బిఆర్ఎస్‌కు ఓటు వేసి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లంక గంగాధర్, ఉజగిరి లక్ష్మి, మాధవరెడ్డి, నాయకులు గజం లక్ష్మిరవి, ఆకుల లక్ష్మి, రంగన్న, జరుపుల భారతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలింగ్ సిబ్బంది శిక్షణా తరగతుల పరిశీలన

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలని కోరుట్ల నియోజకవర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా తెలిపారు. బుధవారం కోరుట్ల నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా యాంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలు, పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగుతల పరిశీలనకు పోలీస్ పరిశీలకులతో కలిసి సందర్శించారు. మల్లాపూర్ మండలంలోని సంగం శ్రీరాంపూర్ పోలింగ్ కేంద్రం, ఓబులాపూర్ చెక్‌పోస్టులను వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు మద్ధతుగా ఇంటింటా ప్రచారం..

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా ఆయన కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ నీల కుమార్, మండలంలోని దేశాయిపల్లిలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వల్బాపూర్ గ్రామంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపితో తదితరులు మాట్లాడుతూ 10 సంవత్సరాల పాలనలో కేసీఆర్ అందించిన పథకాలతో పాటు రేపు అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు.

## ఎస్టీయు జిల్లా అధ్యక్షులుగా మచ్చ శంకర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రం ఎస్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా మచ్చ శంకర్ ఎన్నికయ్యారు. మంగళవారం రాత్రి ఆర్కే డిసి డిగ్రీ కళాశాలలో జరిగిన ఎన్నికల్లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా బైరం హరికిరణ్,జిల్లా ఆర్థిక కార్యదర్శిగా బండి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.రాష్ట్ర కౌన్సిలర్‌లుగా రాజోజి భూమయ్య,శనిగారపు రవి,సీర్నంచ రవీంధర్‌ను ఎన్నుకున్నారు.మిగితా జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్రప్రధాన కార్యదర్శి పర్వతరెడ్డి ఎన్నికల అధికారులుగా శ్రీనివాస్, కిషన్ వ్యవహరించారు.

## తాటిచెట్టు పై నుండి పడి వ్యక్తికి గాయాలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన చిలివేరి మల్లేష్ అనే వ్యక్తి బుధవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి జారి పడి గాయాలపాలయ్యాడు. వివరాళ్ళోకి వెళితే... మల్లేష్ ఎప్పటిలాగే రామలచ్చక్కపేట గ్రామంలో గల తాటిచెట్లు ఎక్కడానికి వెళ్ళి...చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు జారి పడగా తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న గ్రామస్థులు ఇంటికి తీసుకరాగా ప్రాథమిక చికిత్స చేయించి...మెట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గీతా కార్మికుడు అయిన మల్లేష్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని ఆత్మనగర్ ఉపసర్పంచ్ చిలువేరి విజయ్‌గౌడ్ కోరారు.

# హుజూరాబాద్ వార్త

## ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకల సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయంలో సేవ చేస్తే సేవ్ అవుతారని, ఎక్కడైతే సేవ అవసరం ఉందో అక్కడ సేవలు అందించడం వలన మీకు భగవంతుని చేత రక్షింపబడుతారు అనే నినాదంతో సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రతిరోజు ఆహార పదార్థాలను తీసుకెళ్ళడానికి ఉపయోగపడే టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిల్స్, బ్యాగ్‌తో సహా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్, సాయి, సీనియర్ సేవాదళ్ సభ్యులు డాక్టర్ సత్యం సావిత్రి, గౌరిశెట్టి సత్యనారాయణ, గన్ను ఉపేందర్, మురికి మహేందర్, చందా శివ కుమార్, సాయి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేసిన బిఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 19, 8, 13, 20, 9వ వార్డులలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పొనగంటి రాము, దేశిని రాధా సదానందం, దయ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకు, ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ప్రజలు మళ్ళీ కేసీఆర్ సిఎం కావాలని, మన నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వార్డు ప్రజలు గెలిపిస్తామని మద్ధతు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. కారు గుర్తుకే ఓటు వేయాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని వారి సోదరుడు పాడి ప్రతీక్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, జమ్మికుంట 13వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు దీటి ధర్మేందర్, వార్డు అధ్యక్షులు ఉడుత వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు మాటేటి రాజ్ కుమార్, కొక్కుల రమేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సంక్షేమంను పట్టించుకోని కాంగ్రెస్, బిజెపిలు

**- బావి తరాల బాగు కోసం బిఆర్ఎస్‌ను గెలిపించండి**

**- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్**




గోదావరిఖని, ప్రభాతవార్త.

రక్తాన్ని చెమటగా మార్చి, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతున్న సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని ఏనాడూ కూడా కాంగ్రెస్, బిజెపి పార్టీలు పట్టించుకోలేదని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని, కార్మికులను అప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సింగరేణి కార్మికులు నడి రోడ్డు మీద పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో బొగ్గు కుంభ కోణం సింగరేణి ప్రాంతమంతా అతలాకుతమైందని అన్నారు. తెలంగాణ రాక ముందు మన బతుకులు ఎలాగా ఉండేవో ఒక్కసారి కార్మిక అన్నలు ఆలోచించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో సిఎం కెసిఆర్ సార థ్యంలో ప్రతి కార్మిక కుటుంబంలో సంతోషం వెల్లివిరిసిందని అన్నారు. గని కార్మికులను కంటికి రెప్పలాగా కాపాడు కోవడం కోసం సిఎం కెసిఆర్‌నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి, రాష్ట్ర అభివృద్ధిలో, సంక్షే మంలో భాగ స్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. సిఎం కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుం డటంతో ఓర్వలేని కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆంధ్ర పార్టీలతో పొత్తులు పెట్టుకోవడంపై లోనున్న కుట్రలను గ్రహించాలని న్నారు. సింగరేణి ఉనికిని దెబ్బ తీసేందుకే కాంగ్రెస్, బిజెపిలు మోసపూరిత విధానాలను అవలంబిస్తున్నాయని అన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మనమే పాలించు కుందామని ఆయన అన్నారు. బావితరాల బాగు కోసం నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ నెల 24వ తేదీన ముఖ్యమంత్రి కెసిఆర్ భారీ బహిరంగ సభకు వస్తున్న నేపథ్యంలో నియోజక వర్గ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా సిఎం కాలనీ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ అండ్‌పిసి సిబ్బందిని కలిసి ఆయన మాట్లాడారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు గంద్ర దామోదర్ రావు, నూనె కొమురయ్య, కనకం శ్యాంసన్, జావిద్ పాషా, వడ్డెపల్లి శంకర్, దేవా వెంకటేశం, లావుడ్య వెంకటేష్, దొరగాండ్ల మల్లయ్య, రొడ్డ సంపత్, మండ రమేష్, పుట్ట రమేష్, నారాయణ, నర్సయ్య, నాయిని శంకర్, కూసనపల్లి శంకర్, కోంద్ర అంజయ్య, గండు శ్రావణ్, ముదిగిరి మల్లేష్, దాసరి శ్రీనివాస్ తదితరులున్నారు.

# రామగుండం కమీషనరేట్ పరిధిలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రశాంతమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికలు జరిగేందుకు రామగుండం కమీషనరేట్ పరిధిలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు నిర్వహి స్తున్నారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగ కుండా, హింసాత్మక సంఘ టనలు చోటు చేసుకోకుండా, ఎన్నికలను ప్రభావితం చేసే, ప్రజలను ప్రలోభాగాలకు గురి చేసే మద్యం, డబ్బు, వస్తువుల అక్రమ రవాణాకు అవకాశం లేకుండా శాంతియుతంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఎన్నికల సందర్భంగా అనుమానితులు డబ్బులు తరలించే అవకాశం ఉండటంతో బస్టాండ్స్, రైల్వే స్టేషన్స్, లాడ్జలను, వాహనాలను పోలీసులు ఆకస్మికంగా విస్తృత స్థాయిలో ఈ తనిఖీలు చేపడుతున్నారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని రామగుండం సిపి రెమా రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి, అక్రమ రవాణాకు పాల్పడిన, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలు అతిక్రమించిన, ఎతంటి వారైనా ఉపేక్షించచేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిష్పక్షతపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడటమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.

# గోదావరిఖనిలో కాంగ్రెస్ నేతల నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.

మంథని నియోజక వర్గం ముత్తారం మండలం ఓడేడు సర్పంచ్ సిరికొండ బక్కారావు, వారి కుటుంబ సభ్యులపై జరిగిన హత్యా ప్రయత్నం ఖండిస్తూ గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని మహాత్మ గాంధీ విగ్రహం ముందు బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, మహాంకాళి స్వామి హాజరై మాట్లాడుతూ హత్యారాజకీయాలను ఖండించారు. రోజు రోజుకు ఎన్నికలలో శ్రీధర్‌బాబుకు ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు హత్యా రాజకీయాలకు తెరలేపరని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని, దీనిపై కెసిఆర్, కెటిఆర్ స్పందించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రజలు గమనించాలని బిఆర్ఎస్ పార్టీని గద్దె దించాలని ప్రజలను కోరారు. మంచితనానికి మారుపేరైన శ్రీధర్‌బాబును భారీ మెజారిటీతో గెలిపించి, హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పాతపల్లి రవి, బొమ్మక శైలజ రాజేష్, ధనుంజయ్, కల్యాణి, సింహాచలం, సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శంకర్, యుగంధర్, మారంగుల రమేష్, యాకుబ్, ఆడేపు రవి, గడ్డం శేకర్, విజయ్, లచ్చన్న, రంజిత్, నరేష్, రాజు, వసంత్, పవన్, అఖిలేష్, సతీష్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణానికి చెందిన 35వ వార్డు బిజెవైఎం పట్టణాధ్యక్షుడు ములుగూరి సాగర్ పెద్ద సంఖ్యలో తన అనుచరులతో పెద్దపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తి, మున్సిపల్ కో ఆప్షన్ ఛాంపియన్ ట్రైలర్ చంద్రమౌళి, భాగ్యనగర్ వెంకట్ సాయి తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముదిరాజ్ కులస్తులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం వారికి ట్రినిటి విద్యా సంస్థ చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని వారు మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, వైస్ ఎంపిపి ముత్యాల రాజయ్య, గ్రామ సర్పంచ్ తంగెళ్ల సంజీవ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఈదునూరి నర్సింగ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చాంద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ రామ్ చంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, వార్డు మెంబర్ సల్లు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, కళవేని ఐలయ్య, చంద్రమౌళి, రమేష్, రవి, శంకర్, కుమార్, వినోద్, అశోక్, నరేష్, సంపత్, సంజీవ్, నాగరాజు, హరీష్, సమ్మయ్య, రాజు, ప్రశాంత్, సంఘం పెద్ద మనుషులు, నాయకులు, యువకులు తదితరులున్నారు.

# ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను పరిశీలించిన ఆర్ఓ

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం నియోజక వర్గ పరిధిలోని నర్రశాలపల్లి, ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు భారత ఎన్నికల కమీషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు 331 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారి కోసం ప్రత్యే నియోజక వర్గ ప్రాంతాన్ని 24 రూట్స్‌గావిభజించి, 24 ఎన్నికల బృందాలను ఏర్పాటు చేసి, ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు సేకరిస్తున్నామని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆర్ఓ అరుణశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# కోల్‌బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీకి అదనపు బలం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సిపిఐ మిత్ర పక్షంగా వ్యవహరించడం నేపథ్యంలో ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి సిపిఐ అదనపు బలంగా తయారైంది. సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీకి అదనపు బలంగా సిపిఐ అనుబంధ కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) సింగరేణి సంస్థలో బలంగా ఉంది. ఈ నెల 30వతేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో విస్తరించి ఉన్న ఆరు జిల్లాలో పదకొండు డివిజన్లతో సింగరేణి కాలరీస్ సంస్థకు చెందిన బొగ్గు గనులు ఉన్నాయి. ఈ పదకొండు డివిజన్లలో మొదటి నుంచి బలమైన కార్మిక సంఘం ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొనసాగుతుంది. ప్రస్తుతం సింగరేణి సంస్థలో 42వేల మంది కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు దాదాపు 30వేల మంది ఉన్నారు. దాదాపు నూట ముప్పై సంవత్సరాల పైచిలుకు చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో సుమారు ఆరు పదుల చరిత్ర ఎఐటియుసి కలిగి ఉంటుంది. అదీగాక సింగరేణి సంస్థలో మొదటిసారిగా కార్మికుల పక్షాన నిలిచిన ఎర్ర జెండా ఎఐటియుసి అని కార్మికులలో బలమైన నమ్మకం ఉంది. అందుకే సింగరేణిలో టిబిజికెఎస్ పుట్టక ముందు ఎఐటియుసి-ఐఎన్‌టియుసి సంఘాలకు ప్రధాన పోటీ ఉండేది. రెండు, మూడు తరాలుగా ఎఐటియుసి జెండా ఎగురవేశారు. తెలంగాణ ఉద్యమం పుట్టిన తరువాత టిఆర్ఎస్‌కు అనుబంధంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ ఎన్నికలలో 2003లో టిఆర్ఎస్ ఏర్పడిన తరువాత 2004 తరువాత టిబిజికెఎస్ పురుడు పోసుకుంది. అప్పటి నుంచి సింగరే ణిలో ప్రాతిని ధ్యం వహిస్తున్న సంఘంగా కొనసాగుతోంది. ఆ తరువాత సింగరేణిలో జరిగిన సింగరేణి ఎన్నికలలో 2012లో జరిగిన అయిదవ ఎన్నికలలో ఆ తరువాత 2017లో జరిగిన ఆరవ ఎన్నికలలో కూడా రెండు సార్లు వరుస విజయాలు సాధించారు. అయితే సింగరేణిలో కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు 1998లో మొదలైనప్పటి నుంచి మూడు పర్యాయాలు ఎఐటియుసి గుర్తింపు యూనియన్‌గా గెలుపొందింది. ఒక సారి ఐఎన్‌టియుసి, రెండు సార్లు టిబిజికెఎస్ గెలుపొందింది. అయితే ఎప్పుడు ఎన్నికలు జరిగిన ఎఐటియుసి రెండవ మెజారిటీతో ఉంది. అలాగే ప్రాతినిధ్య సంఘంగా కూడా మొదటి నుంచి ప్రాతినిధ్యం వహిస్తుంది. అంటే సింగరేణిలో రామగుండం మూడు డివిజన్లుగా ఉండగా, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి, గోలేటి, భూపాలపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, కొత్తగూడెం కార్పోరేట్ డివిజన్ ఇలా పదకొండ డివిజన్లుగా ఉండగా, ప్రస్తుతం ఇల్లందు, కొత్తగూడెం, మణుగూర్, సత్తుపల్లి, బెల్లంపల్లి, భూపాలపల్లి, గోలేటి ఇలా దాదాపు అన్ని డివిజన్లలో సిపిఐ-ఎఐటియుసి ప్రభావం ఉంటుందని చెప్పవచ్చు. సింగరేణి రెండు తరాల కార్మికులు కూడా రిటైరు అయినప్పటికీ కార్మిక కుటుంబాలు ఉమ్మడిగానే ఉంటాయి. అంటే సింగరేణి కార్మిక కుటుంబాలు దాదాపు బొగ్గు గనులు విస్తరించి ఉన్న రామగుండం, చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి, పినపాక తదితర నియోజక వర్గాలు పూర్తిగా సింగరేణి కార్మికులు, వారి వారి కుటుంబీకులు వేసే ఓట్లపై నాయకుల గెలుపు ప్రభావం చూపుతుందని చెప్పవచ్చు. ఇప్పటికీ ఇప్పుడు సింగరేణిలో 42వేల మంది కార్మికులు, 35వేల మంది ప్రత్యక్షంగా ఉండగా, వారి కుటుంబీకులు పరోక్షంగా మరికొంత మంది కార్మికులు అంతా ఈ పదకొండు అసెంబ్లీ నియోజక వర్గాలలో కాఋకులు ఓట్లు కీలకంగా ఉంటాయని పరిశీలకులు భావిస్తున్నారు. సింగరేణి కాలరీస్ ఏరియాలలో బిఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీకి అనుబంధంగా టిబిజికెఎస్ ఉన్నుటికీ బిఆర్ఎస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్షంగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఐఎన్‌టియుసి కార్మిక సంఘం కూడా ఉంది. ఈ ఐఎన్‌టియుసి లాంటి కార్మిక సంఘాలు కూడా ఒకసారి గుర్తింపు పొందిన యూనియన్‌గా విజయం సాధించడంతోపాటు ప్రాతినిధ్యం హోదాలో ఎప్పుడూ ఉంటుంది. అయితే ప్రస్తుతం ఒకసారి కొన్ని సాంకేతిక కారణాల వలన ఐఎన్‌టియుసి గత ఎన్నికలలో పోటీ చేయకపోవడం కొంత ఐఎన్‌టియుసి ప్రభావం తగ్గిందని చెప్పవచ్చు. అయితే ఇటీవల కాలంలో జాతీయ స్థాయిలో ఐఎన్‌టియుసి నాయకత్వంలో వచ్చిన పరిణామాల ఫలితంగా ఐఎన్‌టియుసి కార్మిక సంఘానికి వేజ్‌బోర్డు సభ్యత్వం కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఐఎన్‌టియుసికి కూడా ఉనికిలోకి వచ్చింది. దరిమిలా ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఎఐటియుసి-సిపిఐ పార్టీ అదనపు బలంగా కూడా భావిస్తున్నారు. ఈ ఎన్నికలలో కోల్‌బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీకి గెలుపు పవనాలు వస్తున్నాయన్న వాధనలు సైతం వస్తున్నాయి. గతంలో 2018లో జరిగిన ఎన్నికలలో కూడా పదకొండు నియోజక వర్గాలలో బిఆర్ఎస్ పార్టీ కేవలం 3 మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజక వర్గాలలో విజయం సాధించగా, మంథని, భూపాలపల్లి, కొత్తగూడెం, పినపాక, ఆసిఫాబాద్, ఇల్లందు నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక సత్తుపల్లి టిడిపి, రామగుండం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మొత్తం నియోజక వర్గాలలో గెలుపు ఓటమి కార్మికులు నిర్ణయించారు. అంటేకారులో ఉన్న వారందరూ టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలవలేదు. నాయకులు గెలిచాక పార్టీ మారితే ఓటర్లు మారుతారా అనేది ప్రశ్నార్థకంగా కనిపిస్తుంది. కోల్‌బెల్ట్ ఏరియాలో అందుకే ఓటర్ల నాడి నాయకులకు అర్థం కావడం లేదని పలువురు ప్రముఖులు, సీనియర్ రాజకీయ నాయకులు, పరిశీలకులు భావిస్తున్నారు. కోల్‌బెల్ట్ ఏరియాలో ఎన్నికల ఫలితాలు ఊహకు అందని రీతిలో ఉండే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.





# సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్

**- ప్రజలందరూ గులాబీ పార్టీ వైపే**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి**

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :





రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగపాటేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండలం జాఫర్‌ఖాన్‌పేట్, కాల్వశ్రీరాంపూర్, పెద్దరాత్‌పల్లి గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తారన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. వారంటీలేని పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చినా, 60 గ్యారంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని తెలంగాణ నంబర్‌వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడా కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, కేసీఆర్ కిట్టు, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ అంటివి ఒక్కటి కూడా కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. నిఒయోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ప్రజలు అండగా నిలవాలని అభ్యర్థించారు. ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే వెంట ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొడుగు రాజకొమురయ్య, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య, పిఎసిఎస్ చైర్మెన్ లు చదువు రాంచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, మాజీ మార్కెట్ చైర్మెన్‌లు కొట్టె సుజాత రవి, రాంచంద్రారెడ్డి, యూత్ మండలాధ్యక్షుడు నూనెటి కుమార్, అనుబంధ సంఘాల అధ్యక్షులు మానస, రమేష్, మండల కో ఆప్షన్ ఇబ్రహీం, కన్వీనర్ నరెడ్ల సదయ్య, సర్పంచ్‌లు శ్రీనివాస్, శ్రీదేవి రాజు, ఎంపిటిసి రమాదేవి రాయమల్లు, సువర్ణ చంద్రు, కౌసల్య శంకర్, ఉపసర్పంచ్ లు కరుణాకర్‌రావు, సాగర్, అల్లం మహేష్, మాజీ పిఎసిఎస్ చైర్మెన్ కొట్టె సమ్మయ్య, మాజీ సర్పంచ్‌లు సారయ్య, మహేందర్, జక్కె రవి, గొడుగు మల్లేష్, గ్రామశాఖ అధ్యక్షులు అదే చంద్రయ్య, సారంగపాణి, సాగర్‌రెడ్డి, శ్రావణ్, రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ కొట్టె సంపత్, పులి రాంరెడ్డి, డైరెక్టర్ నరిగే కుమార్, నాయకులు కుంట శ్రీకాంత్, రాజకొమురయ్య, గొడుగు స్వామి, దుర్గయ్య, దొమ్మటి రాజేశం, దొమ్మటి రాజేశం, సతీష్, ప్రవీణ్, కారుకూరి సుధాకర్, బోడకుంట పోచాలు, గొర్రె కరుణాకర్, వొల్లాల చిరంజీవి, ప్రభాకర్, నరేష్, చంద్రమౌళి, దేవునూరి రాజయ్య, మేడి రమా శ్రీనివాస్, కంప శంకర్, అదే విజయ్, రాధ, అరవింద్, వొదనాలా శ్రీనివాస్, దర్శనాల రాజనర్సు, కనకయ్య, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, భారత రాష్ట్ర సమితి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ములాయం సింగ్ జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ మూలయం సింగ్ యాదవ్ 84వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని స్థాని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మనలో లేనప్పటికీ ఆయన ఆశయాలు నిరంతరం కొనసాగుతాయని మారం తిరుపతి యాదవ్ అన్నారు.

**బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి**

సమాజ్ వాద్ పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి సమాజ్ పార్టీ మద్దతు తెలుపుతుందని మారం తిరుపతి యాదవ్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని సమాజ్ వాద్ పార్టీ కార్యకర్తలు, ఆయా నియోజక వర్గాలలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ వారి గెలుపునకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాద్ పార్టీ నాయకులు లక్ష్మణ్, పెంట రమణ, రాకేష్, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న 15 రోజుల హుండీ ఆదాయం కోటి 7లక్షల 48వేలు

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి హుండీలను బుధవారం లెక్కించారు. 15 రోజుల హుండీ ఆదాయం కోటి 7లక్షల 48వేల 515 రూపాయల నగదు రాగా, 227.5 గ్రాముల బంగారం, 6కిలోల 600ల గ్రాముల వెండి సమకూరిందని ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌లో జరిగిన హుండీ లెకి ్కంపులో దేవస్థానం సిబ్బందితోపాటు పలు స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# అరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పక్కా: మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 22:*
కాంగ్రెస్ పార్టీ పేదల అభ్యునతి కోసం అరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమైందని మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలో ప్రధాన వీధుల్లో గడప గడపకు, షాపు షాపుకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి కుందూరు జైవీర్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిపేస్టో చూసి బీఅర్ఎస్ నాయకుల గుండెల్లో రైల్లు పరిగెడుతున్నాయని, మేనిపేస్టోలో ప్రకటించిన ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తుందన్నారు. అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లిడర్ చింతల చంద్రారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, అన్నెపాక శ్రీను, పిల్లి



అంజనేయులు, చెరుపల్లి ముత్యాలు, మజార్ మెయినుద్దీన్, పొదిల కృష్ణ, వెంపటి శ్రీను, చల్లా మట్టారెడ్డి, సైదులు, నరేందర్, పాంపాటి శ్రీను, నెర్మటి వెంకట్‌రెడ్డి, అన్వర్, నర్సిరెడ్డి, రాజు, ఏసురాజు, చిననారాయణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం

## ...కుటుంబ సభ్యుల ప్రచారం

*నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:*
మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం ఆయన కుటుంబ సభ్యులు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూసుకుంట్ల ప్రభాకార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కూసుకుంట్ల అరుణ, కోడలు రమ్య, కూతురు స్రవంతి మంగల బిఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం అభివృద్ధి మరింతగా అభివృద్ధి చెందాలంటే ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేసే ప్రభాకర్‌రెడ్డిని కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రశేశపెట్టిన మేనిఫెస్టోను వివరిస్తూ , కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసి సంక్షేమ పథకాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, ఇట్ట వెంకట్‌రెడ్డి,పాలక వర్గ సభ్యులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు ,మహిళలు ,యువత ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి ముష్టిపల్లి సర్పంచ్

*నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:*



మునుగోడు నియోజకవర్గం ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ గుండాల అంజయ్య , ఎంపిటిసి రామావత్ బుజ్జి చందులాల్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా బుధవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కెటిఆర్ రోడ్‌షోను సైతం లెక్కచేయకుండా కీలక వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభపరిణామం అన్నారు. మాజి వైస్ ఎంపిపి బొల్లంపల్లి విష్ణుమూర్తి, సాయిలు, నల్లగాసు వెంకటయ్య,జక్కుల మల్లయ్య, ముష్టిపల్లి సురేష్, కిరణ్ ,రాములు, నల్లగంటి శ్రీను, కృష్ణయ్య, నారోజు మల్లయ్య, పిల్లి వెంకటయ్య, దాసరి కృష్ణయ్య, రవి,రాములు, ఆర్‌ఎంపి వెంకటయ్య, ఎరుకల యాదయ్య, మారయ్య, రామావత్ పోలి, సక్రు, అతిరం, పాండు, మంగ్య, లచ్చిరాం సాగర్, చందులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ప్రతి నాయకునికి రాజగోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించండి

## ...రాజగోపాల్‌రెడ్డి కోడలు తారుణ్య ఇంటింటి ప్రచారం

*చండూరు,22,నవంబర్,ప్రభాతవార్త:*
కాంగ్రెస్‌కు ఓటు వేసి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోడలు తారుణ్య చండూరు మున్సిపాలిటీలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడి శ్రీనివాసులు, సంకోజు బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

*మర్రిగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త*



మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో బుధవారం వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపిపి అనంతరాజుగౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర భ్ంగా ప్రభాకర్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మానుపాటి నర్సింహా, గొట్టిముక్కల ముత్యాలు, కొప్పుల నారాయణరెడ్డి, గుండ్ల శంకర్, దామర మల్లేష్, పోలే మల్లయ్య, తిరుమని వెంకటేష్, మోలగోని శ్రీశైలం, చాపల రామస్వామి, ఏర్పుల నర్సింహా, ఏర్పుల వెంకటేశ్వర్లు, ఏర్పుల నరేందర్, హరీష్, తిప్పర్తి శ్రీరాములు, పగిళ్ల భిక్షమయ్య, ఏర్పుల యాదయ్య, గిరి, సైదులు, నరసింహా, శ్రీశైలం, శ్రీకాంత్, మానుపాటి వెంకటయ్య, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరికలు

*నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:*



నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఆయా పార్టీలను వీడి బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. పార్టీలో చేరినవారిలో వట్టికోటి శంకర్,పచ్చిపాల లోకయ్య, గోపు రాజు, వట్టికోటి యాదయ్య, గోపు సాయి, ఉడుత శంకర్, బుషిపాక నగేష్‌లు ఉన్నారు.

# ఆర్థికంగా దేశాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాని మోడీ లక్ష్యం

## – యువత దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలి
## – మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యా సాగర్ రావు

*చందుర్తి, ప్రభాతవార్త.*



దేశంలో నరేంద్రమోడీ పాలన ప్రపంచ వ్యాప్తంగా భారత దేశానికి మంచి గుర్తింపు వచ్చిందని, యువత దేశ అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేయాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యా సాగర్ రావు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ విదాయ సాగర్ రావు మాట్లాడుతూ యువకులు దేశ రక్షణలో ప్రత్యేక పాత్ర పోసించాలని అన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు ప్రపంచంలోని అన్ని దేశాలు ప్రధాని మోడీ సలహాలు తీసుకుంటున్నాయని అన్నారు. దేశంలో అన్ని కుల వృత్తుల వారి నైపుణ్యాలు వెలికి తీసి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కుటిర పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు బిజెపి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పిఎం విశ్వకర్మ యువజన పథకంలో చేతి వృత్తుల వారికి ప్రోత్సాహాన్ని అందిస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో వారిని ఆదరించి, అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. రాజకీయ నాయకులు పదవులను, హోదాలను మరిచి ఒకరినొకరు దూషించుకుంటున్నారని, ఈ సరైన విధానం కాదని అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటమి సహజమని అన్నారు. 2014లో ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛ భారత్ 2019 వరకు వంద శాతం పూర్తి చేయగలిగారని అన్నారు. అదేవిధంగా మేడిన్ ఇండియా లాగా మార్చేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో పని చేసిన ప్రధానులు కూడా దేశ అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేవారని కొనియాడారు. ఈ ప్రాంత ప్రజల అభిమానం తనకు ఉండటం అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరికొండ ప్రేమలత, ఉప సర్పంచ్ చిర్రం తిరుపతి, నియోజక వర్గ బిజెపి కన్వీనర్ మార్త సత్తయ్య, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు పొంచెట్టి రాకేష్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాసరి గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి పుష్పలత

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం మడక గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే సతీమణి పుష్పలత ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ సిఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలందరికి ఏదో ఒక పథకాన్ని అందే విధంగా చేసిన ఘనత సిఎం కేసీఆర్ కే దక్కిందని అదే విధంగా పెద్దపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసిన ఘనత ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి దక్కిందని, పెద్దపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి పనులు జరగాలంటే ప్రజలు అందరూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, ఎంపిటిసి నోముల పద్మావతి ఇంద్రరెడ్డి, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ తో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటి పథకాలు పక్కగా ఆమలు చేస్తాం

### కాంగ్రెస్ పార్టీని ఆదరించండి... అభివృద్ధి చేస్తాం

### ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్



పెగడపల్లి - ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి... అభివృద్ధి చేస్తాం, ఆరు గ్యారంటి పథకాలు పక్కగా ఆమలు చేస్తామని ఆశీర్వదించాలని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని రాంనగర్, రాములపల్లి, నంచర్ల, దేవికొండ, ల్యాగలమర్రి, రాంబద్రునిపల్లి, పెగడపల్లి గ్రామాలలో లక్ష్మణ్‌కుమార్ ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు లక్ష్మణ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు నుదిట తిలకం దిద్ది ఘనంగా స్వాగతం తెలిపారు. అనంతరం ఆయన గ్రామాలలో తిరుగుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఐదు సార్లు ఓడిపోయానని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మార్కెట్ కమిటి మాజీ మండల అధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, నాయకులు అమిరిశెట్టి మల్లారెడ్డి, కడారి తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్. సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, పూసాల తిరుపతి, చాట్ల భాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, మద్దెల సుధీర్, పటేల్ సత్యనారయణ రెడ్డి, కట్ల సత్తయ్య, కొండ మధుసూదన్, కట్ల శ్రీనివాస్, దీకొండ మహేంధర్, జీలా రాకేష్ యాదవ్, వద్లూరి ప్రవీణ్‌కుమార్, సుంకరి రవి, మాదారపు శ్రీధర్ రావు, కొండ రామగౌడ్, అశోక్ రెడ్డి, ఎల్లయ్య, చంద్రయ్య, తౌటు గంగాధర్, మధుకర్, నాంపెల్లి, సతీష్ గౌడ్, శేఖర్, శ్రీనివాస్, రాయమల్లు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిని చూసి బిఆర్‌ఎస్‌ను గెలిపించండి

పెగడపల్లి - ప్రభాతవార్త :

అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు వెంగళాయిపేట, వివిధ గ్రామాలలో బుధవారం ఇటింటా ప్రచారం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తోట మోహన్ రెడ్డి, నాయకులు చిన్నం తిరుపతి, సాగి భాస్కర్ రావు, సత్యనారయణ రావు, పిట్టల కర్ణాకర్, దావుల దేవయ్య, మహేంధర్ తదితరులు ఉన్నారు.



## ఓటర్లు తమ ఓటు హక్కును నిర్బయంగా వినియోగించుకోవాలలి



గంగాధర ఎస్సై సుల్లా అభిలాష్

గంగాధర,ప్రభాతవార్త.

మండలంలో అర్హులైన ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా, నిర్బయంగా వినియోగించుకోవాలని గంగాధర ఎస్సై పుల్లా అభిలాష్ అన్నారు. సాదారణ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలన్నారు. గంగాధర మండలంలో మొత్తం 64 పోలింగ్ స్టేషన్‌లు, 40లొకేషన్స్ వద్ద కట్టు దిట్టమైనా అవసరం అయిన అన్ని చర్యలు తీసున్నట్లు తెలిపారు. ఎవరికైనా ఓటు వేయాలని బెదిరించినా, ప్రలోభాలకు గురి చేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. రాజకీయ పార్టీలు ప్రచారం చేసుకునేటప్పుడు పరస్పర వివాదాలకు దూశనలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అందరు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంగించిన వారిపై కఠన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఓటమి భయంతోనే బిఆర్‌ఎస్ నాయకులపై దాడులు

### ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఓటమి భయం పట్టుకుందని, ఓటమి భయంతోనే బిఆర్ఎస్ నాయకులై దాడులకు కాంగ్రెస్ తెగబడుతున్నారని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. బుధవారం ముత్తారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మహాముత్తారం మండలం మీనాజీపేట, కిష్టంపేటలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పిటిసి సభ్యులు మండల రాజిరెడ్డిపై ముత్తారం మండలం ఓడేడు గ్రామ సర్పంచ్ సిరికొండ బక్కారావు కత్తులతో దాడి చేయడాన్ని ఆయన ఖండించారు. కత్తులతో దాడి చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. అలాగే సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి మాట్లాడుతూ సిరికొండ బక్కారావు గతంలో నక్కలైట్‌గా పని చేస్తున్న క్రమంలో ప్రజలు, బయపడ్డారు కావచ్చు కానీ, ఇప్పుడు మాత్రం



ఆయనకు ఎవ్వరూ భయపడే ప్రసక్తే లేదని, ఇలాంటి చర్యలు మానుకోకుంటే తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. శ్రీధర్‌బాబుకు ఎన్నికల సమయంలో గుండాలను, మాజీ నక్సలైట్లను వాడుకోవడం ఆనవాయితీగా వస్తుందని విమర్శించారు. రాజిరెడ్డిపై జరిగిన హత్యాయత్నంపై కేసు నమోదు చేసి, చట్టపరంగా దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తిత్తుల శ్రీనివాస్, పాపారావు, ఇల్లెందుల అశోక్, చెలకల అశోక్ యాదవ్, అడవీ శ్రీరాంపూర్ సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ తదితరులున్నారు.

## దాడికి పాల్పడ్డ బిఆర్‌ఎస్ నాయకులపై కేసు నమోదు చేయాలి

### ఖమ్మంపల్లిలో కాంగ్రెస్ నాయకుల నిరసన - రోడ్డుపై బైఠాయింపు

ముత్తారం, ప్రభాతవార్త.

మహాముత్తారం మండలం మీనాజీపేట, కిష్టంపేట గ్రామంలో మంగళవారం రాత్రి ఓడేడు కాంగ్రెస్ సర్పంచ్ సిరికొండ బక్కారావుపై కత్తులతో దాడి చేయడాన్ని నిరసిస్తూ ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని భూలక్ష్మి ప్రధాన రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు బైఠాయించి బుధవారం నిరసన తెలిపారు. మహాముత్తారం మాజీ జడ్పిటిసి మండల రాజిరెడ్డి అతని అనుచరులతో కలిసి బక్కారావుపై కత్తులతో దాడి చేసి, హత్యాయత్నం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. మంథని నియోజక వర్గంలో బిఆర్ఎస్ నాయకులు హత్యారాజకీయాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని, దీన్ని నియోజక వర్గ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ప్రజలు తీర్పు ఇచ్చే సమయం ఆసన్నమైందని తెలిపారు. దాడికి పాల్పడ్డ బిఆర్ఎస్ నాయకులపై హత్యా యత్నం కేసు నమోదు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిలి, కాంగ్రెస్ నాయకులు బగ్గని శ్రీనివాస్, అర్సం రవీందర్, ఏరువ రవీందర్, పన్నాల సురేష్, వేల్పుల ఓదెలు, గడ్డం రాజేశం, చిద్దె సమ్మయ్య, అనవేన సురేష్, జాగరి రాజు, అల్లం రాకేష్, అల్లం స్వామితోపాటు పలువురున్నారు.

# ధర్మపురి వార్త

## శ్రీచైతన్యలో ప్రారంభమైన జాతీయ ఫార్మాసీ ఉత్సవాలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం ఎల్ యం.డీ కాలనీలోగల శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో 62 వ జాతీయ ఫార్మాసీ ఉత్సవాలు 2023 నిర్వహిస్తున్న సందర్బంగా వివిద అంశాలపట్ల అవగాహన సదస్సు ను నిర్వహిస్తున్నట్లుగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. బుదవారం కళాశాలలో మానసిక సమస్యలు నివారణ అనేఅంశం పై కరీంనగర్ జిల్లా ఆస్పత్రి కి చెందిన మానసిక ,నరాల నిపుణులు డాక్టర్ ఎల్ వర్షి విద్యార్ధులకు అవగాహన కల్పించినట్లుగా చైర్మన్ రమేష్ రెడ్డి తెలిపారు. అనంతరం కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ విధ్యార్ధులు అందరూ మానసికంగా శారీరకంగా దృడంగా ఉండాలని, మానసిక సమస్యల నివారణకు ఫార్మాసీ విద్యార్ధులు అందరూ తమ వంతు కృషిగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. డైరెక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్ధులు అందరూ దృడంగా ఉండటంతో పాటుగా, జీవితంలో లక్ష్యాలను నెరవేర్చుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రామ నర్సింహరెడ్డి గారు ఫార్మాసీ ఉత్సవాత్సల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు అప్పారావు, రవిందర్ రెడ్డి, రాంప్రసాద్, చంద్రమౌళి, ధనుంజయ్, అద్యాపకులు, విద్యార్ధులు పాల్గోన్నారు.

## బీఆర్ఎస్ ప్రచారంలో అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేతపై కేసు నమోదు

### సబ్ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి రాజేష్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం రోజున బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఆర్దికశాఖ మంత్రి హరీష్‌రావ్ ఎన్నికల ప్రచారంలో అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేతపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. వీరు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా డ్రోన్ కెమెరా వినియోగం నిబంధనలకు విరుద్ధం కావడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీపై కూడా రెండు కేసులు, ప్రచార అనుమతి తీసుకున్న సమయం తర్వాత కూడా ప్రచారం కొనసాగించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం కావడంతో రెండు కేసులు నమోదు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, డీజేల నిర్వహణ, టపాకాయలు పేల్చడం వంటి పనులకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై రాజేష్ తెలిపారు.

## ఎన్నికల నియామావళి ఉల్లంగించే చర్యలకు పాల్పడితే కఠన చర్యలు

### చొప్పదండి సిఐ రవీందర్

గంగాధర,ప్రభాతవార్త.

ఎన్నికల సందర్బంగా ప్రవర్తనా నియమావళి ఉల్లంగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠన చర్యలు తీసుకుంటామని చొప్పదండి సిఐ రవీందర్ అన్నారు. గంగాధర మండలం గర్శకుర్తిలో పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించి కరీంనగర్ పోలీసు కమీషనర్ ఆదేశాల మేరకు బుధవారం గ్రామంలో పోలీసులు ,స్పెషల్‌టీం ఆద్వర్యంలో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీస్తున్న దృష్ట్యా ముందస్తు చర్యలలో బాగంగా సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలుగా గుర్తించి ఎన్నికల్లో విఘాతం కలిగించకుండా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విఘాతం కలిగిస్తే చట్టరిత్యా కేసులు ఉంటాయని అన్నారు. పాత నేరస్తులను బైండోవర్ చేస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర ఎస్సై పుల్లా అభిలాష్ ,రామడుగు ఎస్సై తిరుపతి, చొప్పద్డఇ ఎస్సై ఉపేంద్రచారి, కరీంనగర్ స్పేషల్ యాక్షన్ టీం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి మాజీ ప్రజాప్రతినిధులకు పెన్షన్‌సౌకర్యం

### కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన చైర్మన్ శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు



మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మాజీ సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు, జడ్పీటీసీలకు పెన్షన్‌సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పటం పట్ల మంథని మండల మాజీ ప్రజాప్రతినిధులు మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం హాయంలో స్తానిక సంస్తల ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటీలకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని చెప్పటం సంతోషకరమన్నారు. మాజీ ప్రజా ప్రతినిధులు అందరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషిచేయాలని అదేవిధంగా మంథనిలో కాంగ్రెస్ అభ్యర్తి శ్రీధర్‌బాబు గెలుపుకోసం అంకిత భావంతో కృషిచేయాలన్నారు. మాజీ ప్రజాప్రతినిధుల సమస్యలు తెలుసుకుని వారికి పెన్షన్ సౌకర్యం కల్పించటం కోసం మ్యానిఫెస్టోలో చేర్చటం పట్ల వారు శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు జనగామ నర్సింగరావు, ఒడ్నాల శ్రీనివాస్, మాల సరోజన, శ్రీరంభట్ల సంతోషిణీ, ఒడ్నాల ప్రవల్లిక, పోలు రజిత, సీమంతుల ఓదెలు, చంద్రు రాజమల్లు, కుదుదుల కోటన్న, రాంరాజశేఖర్, వేలు ఎల రాజు, కౌటం నారాయణ, రాజిరెడ్డి, మంథని కరుణకృష్ణ, నాగుల రాజన్న, కుదుదుల వెంకన్న, దాసరి గట్టయ్య, దొరగోర్ల శ్రీనివాస్, ఐలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## దళితులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోకనీ్వనర్ గజ్జెల స్వామి



మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో దళితులకు న్యాయం జరగాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని దీనికోసం రాష్ట్రంలోని దళితులందరు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని టిపిసిసి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోకన్వీనర్ గజ్జెల స్వామి అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళితబంధు పేరుతో దళితులను మోసం చేశాడని దళితులను బిఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల్లో కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తుందన్నారు. మంథని నియోజకవర్గంలో దళితులందరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి అధిక మజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. దళితులకు న్యాయం చేసేది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని కాం గ్రెస్ పార్టీని కాపాడుకోవల్సిన భాద్యత ప్రతి ఒక్క దళితునిపైన ఉందన్నారు. ఈ సమావేశంలో డివిజన్ ఎస్సీసెల్ అద్యక్షుడు మంథని సత్యం, మండల అధ్యక్షుడు మంథని రాకేష్, అధికార ప్రతినిధి తోకల మల్లేష్, ఆర్ల నారాయణ, మంథని సమ్మయ్య, లింగయ్య, రోడ్డ రాజేశ్వర్‌రావు, ఆరెల్లి శ్రీధర్, మంథని కుమార్, దూడపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు బక్కారావు పైన బిఆర్‌ఎస్ దుండగుల దాడి అమానుషం

### మంథనిలో హత్యారాజకీయాలకు తెరలేపిన బిఆర్‌ఎస్ పార్టీ

### మంథని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీపక్షాన ఎన్నికల్లో ప్రచారం చేసే నాయకులను చంపేస్తామని బెదిరించటంతో పాటు మహాముత్తారం మండలంలోని మీనాజీపేటలో ఓడేడ్ సర్పంచ్ బక్కారావుపైన బిఆర్‌ఎస్ నాయకులు హత్యాయత్నం చేయటం అమానుషమని మంథనిలో హత్యా రాజకీయాలకు బిఆర్‌ఎస్ పార్టీ తెరలేపిందని కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆరోపించారు. బుధవారం మంథనిలో ఆయన విలేకరులతో మాట్లాడారు తమ నాయకుడు బక్కారావుపైన ఇనుపరాడ్లతో దాడిచేయటంతో బక్కారావుతోపాటు ఆయన బార్యకు గాయాలైయ్యాని వారు వరంగల్‌లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన అన్నారు. ఎని ్నకల్లో మంథని నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీ కాకుండా మర పార్టీ ప్రచారం చేయవద్దా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల కమీషన్ ఈవిషయంలో ఎందుకు పటిట్టించుకోవటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచారంచేస్తే చంపేస్తామని ఫోన్లద్వార బెదిరింపులు బిఆర్‌ఎస్ నాయకులు చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రాణాలకు బిఆర్‌ఎస్ నాయకులతో ముప్పు ఉందని ఈవిషయంలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు. మంథనిలో హత్యా రాజకీయాలను, గుండా రాజకీయాలను, రౌడీ రాజకీయాలను బిఆర్‌ఎస్ నాయకులు పెంచిపోషిస్తున్నారని ఆయన అన్నారు. మంథనిలో న్యాయవాద దంపతులను హత్యచేసిన వారిలో ఆనాటి బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు, బిఆర్‌ఎస్ అభ్యర్థి మేనల్లుడు ఉన్నది నిజం కాదాఅని అయన అన్నారు. మంథని నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీ ఓటమి భయంతో ప్రజలను గందరగోళం సృష్టించటానికి ప్రయత్నం చేస్తున్నారనని ఆయన అన్నారు. మంథనిలో ప్రజాస్వామ్యం ఉందా పోలీసులు ఎందుకు పట్టించుకోవటం లేదన్నారు. మహాముత్తారం మండలంలో జరిగిన దాడిపైన నిజనిర్ధారణ కమిటీ వేసి విచారణ చేయాలన్నారు. బిఆర్‌ఎస్ నాయకుడు తనకు తానే పొడుచుకుని కాంగ్రెస్ పార్టీపైన నెపం వేసు ్తన్నారని దీనిపైన పోలీసులు విచారణ జరిపి రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలన్నారు. మంథనిలో బిఆర్‌ఎస్ నాయకుల ఆగడాలను ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించాలన్నారు. వీటన్నింటిపైన భారత ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు. రాయలసీమ ఫ్యాక్షనిస్టు విధానాన్ని మంథనిలో తీసుకవస్తున్న బిఆర్‌ఎస్ నాయకుల వ్యవహారాన్ని ఈ ప్రాంతప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా నిర్భయంగా ఎన్నికలు జరిగేవిధంగా వాతావర్ణమును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మంథని నియోజకవర ్గంలో ఏఒక్క కాంగ్రెస్ కార్యకర్తపైన దాడిజరిగినా పూర్తి భాద్యత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీజడ్పీటీసీ నాగినేని జగన్‌మోమన్‌రావు, కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, ఆరెల్లి కొమురయ్యగౌడ్, అయిలి ప్రసాద్, ముస్కుల సురేందర్‌రెడ్డి, జనగామ నర్సింగరావు, జమీల్ అహ్మద్ పాల్గొన్నారు.




## మాజీ మావోయిస్టులపై పుట్ట మధు అసత్య ఆరోపణలు మానుకోవాలి

### మహాముత్తారంలో సర్పంచ్ బక్కారావు పై దాడిని ఖండించిన మాజీ మావోలు



మంథని - ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారం కోసం అడవుల్లో ప్రాణాలకు తెగించి పోరాడిన మావోయిస్టులు ప్రభుత్వం పిలుపుమేరకు జనజీవన ప్రవంతిలో కలిసి జీవిస్తుంటే తమపైన మంథని బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మదు అసత్య ఆరోపణలు చేస్తున్నాడని ఇలాంటి అసత్యఆరోపణలను మానుకోవాలని ప్రజలు అన్నివిషయాలు గమనిస్తున్నారని మాజీమావోయిస్టులు బందారపు మల్లయ్య అలియాస్ చంద్రన్న, ఆరెల్లి కొమురయ్యగౌడ్ పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ నక్సలైట్లకు ప్రభుత్వం నుండి అన్నివిధాలుగా సహాకారం అందిస్తామని అండగా ఉంటామని 2014లో పుట్టమదు మావద్దకు వస్తే తాము పూర్తిస్థాయలో మద్దతు ఇచ్చామని ఎమ్మెల్యే అయిన తరువాత తమను పట్టించుకోలేదన్నారు. నేడు మాజీ మావోయిస్టులు తుపాకులతో కత్తులతో తిరుగుతూ బిఆర్‌ఎస్ నాయకులను బెదిరిస్తున్నారని, దాడులు చేస్తున్నారని పుట్ట మదు ఆరోపించటాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. ఆనాడు పుట్ట మదుకు మద్దతు తెలిపినపుడు మాదగ్గర తుపాకులు లేకుండా నేడు ఏలా వచ్చాయని వారు అన్నారు. మాజీ మావోయిస్టులపైన తప్పుడు ఆరోపణలు చేస్తున్న పుట్ట మధు వ్యవహారాన్ని తాము ప్రజల మద్యలోనే తేల్చుకుంటామన్నారు. మహముత్తారం మండలం మీనాజీ పేటలో ఓడేడ్ సర్పంచ్ మాజీ నక్సలైటు బక్కారావుపైన బిఆర్‌ఎస్ మాజీ జడ్పీటీసీ రాజిరెడ్డి ఇనుపరాడ్లతో దాడి చచేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తాము కొన్ని దశాబ్దాలుగా ప్రజల సమస్యలకోసం పోరాటం చేశామని ఈ పోరాటంలో తమ లాంటి వారు ఎందరో ప్రాణత్యాగం చేశారని వారు అన్నారు. తమకు కాంగ్రెస్ అభ్యర్తి శ్రీదర్‌బాబు తుపాకులు, కత్తులు కొనిపెట్టి దాడులు చేయిస్తున్నారని తప్పుడు ప్రకటనలు చేయటాన్ని వారు తప్పుపట్టారు. ప్రభుత్వం లొంగిపోయిన నక్సలైట్లకు ఏలాంటి పునరావసాలు కల్పించలేదన్నారు. 5ఎకరాల భూమి 2గుంటల ఇంటి స్థలం ఇస్తామని చెప్పి హామి ఇచ్చిన పుట్ట మదు ఎమ్మెల్యే అయిన తరువాత నిలబెట్టుకోలేకపోయాడన్నారు. మాజీ మావోయిస్టులపైన పుట్ట మదు చేసి అసత్య ఆరోపణలను తాము ప్రజలవద్దకు వెళ్లి వివరించి వారిని చైతన్యపరుస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మాజీ మావోయిస్టులు అందరు ఒకతాటిపైకి వచ్చి పుట్ట మదు చేసిన ఆరోపణలు తిప్పికొడుతామన్నారు. ఈ సమావేశంలో మాజీ మావోయిస్టులు చంద్రు శ్రీనివాస్, యేసుల పోచం, జంజర్ల శ్రీను, బొమ్మబాపురెడ్డి, కండె గట్టయ్య, గాడెపు బానేష్, ఆడపు శంకరయ్య, పావిరాల ఓదెలు పాల్గొన్నారు.

## బిసిలు ఎదిగితే దాడి చేయటమే కాంగ్రెస్ నైజం

### అధికారం కోసం అబద్దపు పథకాలతో వస్తున్న కాంగ్రెస్‌పార్టీ

### బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

బిసిలు రాజకీయంగా ఎదుగితే వారిపైన దాడిచేయించి తప్పించటానికి కాంగ్రెస్ నాయకులు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని ఎన్నికల సమయంలో ప్రజలు పరేషాన్ కావద్దని ఆలోచించి ఓట్లు వేయాలని బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. బుధవారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంలోని చింతకాని, అంకుషాపూర్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లు వచ్చాయంటే ప్రజలు ఆగమై తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. ఒక సారి కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి 5సంవత్సరాలు అభివృద్ధికి దూరమైనామన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో మహాముత్తారం మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నా గతంలోని ప్రభుత్వాలు మారుమూల గ్రామాల అభివృద్ధిని మరిచిపోయిందన్నారు. తాను నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏం చేయని వ్యక్తి మళ్లీ ఓట్ల సమయంలో అబద్దాలతో ముందుకు వస్తున్నాడని ఆయన అన్నారు. 2014లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఎను ్నకుంటే మంథని ప్రాంతాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశానని మళ్లీ తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు. .తాను ఎమ్మెల్యేగా ఉన్న నాలుగు సంవత్సరాలు చేసిన అభివృద్ధి సేవా కార్యక్రమాలు మీముందు ఉన్నాయని వాటిని చూసి ఓట్లు వేయాలన్నారు. నియోజకవర్గంలో బిసిలను ఎస్సీలను కా ం గ్రెస్ నాయకులు రాజకీయంగా ఎదగనీయలేదన్నారు. మంథని ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల అవసరాలు తీర్చే ఏ ఒక్క అభివృద్ధి పను లు చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలన వస్తే అభివృద్ధి వెనక్కిపోతుందన్నారు. ప్రజలు మళ్లీ కరెంటు కష్టాలను చూడాల్సి వస్తుందన్నారు. రైతులకు 3గంటల విద్యుత్ అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన వెయ్యి కోట్ల నిధులతో మంథని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసుకెలుతామన్నారు. తాను ఇచ్చిన మాటలకు కట్టుబడి పనిచేస్తానని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి తోపాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మండలంలోని బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాం





- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసన సభకు జరుగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమీషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచార నిమిత్తం రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఇప్పటి వరకు జిల్లాలో 21 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# సైదాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



**సైదాపూర్, ప్రభాత వార్త:** కరీంనగర్ కమీషనరేట్ లో గల సైదాపూర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలని, పాత ఎన్నికల నేరస్తులు, రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియను విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బందితో వారికి కేటాయించబడ్డ ప్రాంత పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్నరోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరుగనున్నందున రెట్టించిన ఉత్సాహంతో పటిష్ట ప్రణాళికతో పని చేయాలని అన్నారు. కోడ్ ఉల్లంఘించిన దృష్టి పెట్టాలని, గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలని అన్నారు. నిఘా వ్యవస్థను పటిష్ట పరిచి అనుమతి లేని సమావేశాలు, విందు కార్యక్రమాలు, అక్రమ పంపిణీలను గుర్తించి బాధ్యులతో పాటు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకోవాలని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్తులపై, రౌడీ షీటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని, ఉల్లంఘిస్తే బౌండ్ డౌన్ చేసి పూచికత్తు సొమ్ము మొత్తాన్ని జప్తు చేయాల్సి వస్తుందని, జైలు శిక్షకూడా విధించబడుతుందని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ వారికి పూర్తిగా సహకరించాలని, వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధుల్లో పక్షపాత వైఖరిని ప్రదర్శించిన లేదా నిర్లక్ష్యంగా వ్యవహరించిన శాఖ పరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి, హుజురాబాద్ గ్రామీణ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్‌హెచ్ఓ సబ్ ఇన్స్పెక్టర్ జన్ను ఆరోగ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు తప్పవు



- రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి,ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ గత 50 ఏళ్ల పాలనలో ప్రజలు కనీస సౌకర్యాలు పొందేందుకు సైతం ఇబ్బందులు పడాల్సి వచ్చిందని,తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు సమస్యలు తప్పవని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి మండలం తిమ్మాపూర్, బూరుగుపల్లి, రాయపట్నం గ్రామాల్లో బుధవారం మంత్రి ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు బతుకమ్మలతో మంత్రికి స్వాగతం పలికారు. ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు చేపడుతామని హామీ ఇస్తున్న కాంగ్రెస్ నేతలు,పక్క రాష్ట్రమైన కర్ణాటకలో అధికారంలో ఉన్నకాంగ్రెస్ తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను ఎందుకు అమలుచేయడం లేదని విమర్శించారు.ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టి,అమలు చేస్తున్న పథకాలను దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ వారు 50 ఏళ్ల అధికారంలో ఉండి ఏం చేశారని,మళ్లీ ఇప్పుడు ఒక ఛాన్స్ ఇవ్వాలని ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు.గత కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని,వ్యవసాయ సాగు కోసం రాత్రి వేళల్లో పొలాలకు వద్దకు వెళ్లి పాముకాటుకు గురై ఎంతోమందిరైతులు చనిపోయారని,ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే రైతులే స్వయంగా డబ్బులు పోగు చేసుకొని ట్రాన్స్‌ఫార్మర్ల కోసం డిడిలు కట్టేవారని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ 24 గంటలు అందిస్తుంటే,కాంగ్రెస్ నాయకులు 3 గంటలు సరిపోతుందని మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు.రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు పథకం ప్రవేశపెట్టి,65 లక్షల మంది రైతులకు 65 వేల కోట్లు రైతుబంధు అందజేయడం జరిగిందని,వృద్ధులకు ,వికలాంగులకు,ఒంటరి మహిళలకు,బీడి కార్మికులకు పెన్షన్ అందిస్తూ,వారికి అండగా నిలుస్తున్నారని అన్నారు.తెలంగాణ ప్రజలు తాము పొందిన సహాయాన్ని మర్చిపోరని,తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బారాస ప్రభుత్వానికి మద్దతు తెలిపి తిరిగి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బారాస పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.



## తనిఖీలలో జప్తు చేసిన

# కోటి 62లక్షల 72వేల 360 రూపాయలు

- కోటి 19లక్షల 97వేల 360 రూపాయల విడుదల

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 62లక్షల 72వేల 360 రూపాయల్లో, కోటి 19లక్షల 97వేల 360 రూపాయలు విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు కోటి 62లక్షల 72వేల 360 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ కోటి 19లక్షల 97వేల 360 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించినందున 42లక్షల75వేల రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు.

# బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు
- రెండోసారి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను గెలిపించండి
- జగిత్యాల ఎన్నికల ఇంచార్జీ మాజీమంత్రి రాజేశంగౌడ్



**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని జగిత్యాల ఎన్నికలు ఇంచార్జీ మాజీ మంత్రి గోడిసెల రాజేశంగౌడ్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలంలోని చల్‌గల్, తాటిపల్లి, మోరపల్లి, చర్లపల్లి గ్రామాలలో జగిత్యాల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్‌కుమార్, జగిత్యాల ఎన్నికల ఇంచార్జీ మాజీ సీనియర్ మంత్రి గోడిసెల రాజేశంగౌడ్,సోమవారం కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులు,అందించిన సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రెండో సారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మండల,గ్రామ నాయకులు, మహిళలు, యువకులు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న సిఎం కేసిఆర్

- ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి
- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అహర్నిశలు కృషి చేస్తున్న సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను ఈ నెల 24వ తేదీన స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో చేపట్టనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రచారం చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడ్డాక దశాబ్ది కాలంలోనే కెసిఆర్ సారథ్యంలోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. అంతేగాకుండా సిఎం కెసిఆర్ సహకారంతో కెటిఆర్ అండదండలతో రామగుండంను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని ఆయన అన్నారు. స్థానిక బిడ్డగా, నా రామగుండం ప్రజల ఆరోగ్యం కోసం మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉచితంగా వైద్య సదుపాయాలను అందించడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో సమాజాభివృద్ధిని కాంక్షించే నాయకునికి, ఉన్నత విలువలు కలిగిన నాయకునికి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆయన అన్నారు. తప్పుడు నిర్ణయంతో ముందుకు సాగితే భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు. కాగా, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నిర్వహించే భారీ సభకు ప్రజలందరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి, కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, సర్పంచ్ షేర్ల లక్ష్మీపతి, నాయకులు కౌశిక హరి, మాదాసు రామ్మూర్తి, నడిపల్లి మురళీధర్ రావు, మెతుకు దేవరాజ్, పిల్లి రమేష్, చిప్ప రాజేశం, దొమ్మేటి వాసు, మంద రమేష్ గౌడ్, డాక్టర్ శ్రీహరి, కంది చంద్రయ్య, గఫూర్ తదితరులున్నారు.